RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 463 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 2 జూలై 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# ఊహాజనిత కారణాలు చెప్పకండి

- ప్రమాద ఘటనపై సీఎం సీరియస్
- భద్రతా ప్రమాణాలపై సీఎం ఆరా
- 24 గంటలు దాటినా రాని సిగాచీ యాజమాన్యం
- పాశమైలారం ప్రమాద ప్రాంతంలో భవన శిథిలాలు పరిశీలించిన సీఎం
- ప్రమాద ఘటనపై సహాయ చర్యల గురించి అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సీఎం వెంట మంత్రులు వివేక్, శ్రీధర్‌బాబు, పొంగులేటి, రాజనర్సింహ





సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన ఆయన సహాయ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రులు వివేక్, శ్రీధర్‌బాబు, పొంగులేటి, రాజనర్సింహలతో సీఎం ప్రమాద ప్రాంతంలో భవన శిథిలాలను పరిశీలించారు. అనంతరం ప్రమాద స్థలంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై సీఎం ఆరా తీశారు. పరిశ్రమలో తరచుగా తనిఖీలు చేశారా? ఈ పరిశ్రమలో గతంలో ప్రమాదాలు జరిగాయా? అని అధికారులను అడిగారు. పరిశ్రమ కార్మికులకు - మిగతా3లో



## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..
- దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి
- ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం

### గోదావరి-బనకచర్ల..
# కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి



- బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం తాపత్రయపడుతోంది
- నీళ్ల సెంటిమెంటే బీఆర్ఎస్ పార్టీని బతికిస్తోందని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారు
- అందుకోసం పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబుతోపాటు తెలంగాణ ప్రభుత్వాన్నీ భూతాలుగా చూపుతున్నారు
- కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని క్షుద్రపూజలు చేసినట్లుగా ఆలోచిస్తున్నారు
- తెలంగాణ ప్రజల నీటి హక్కులను కాపాడాల్సి ఉంది

హైదరాబాద్

తెలంగాణ జలాల విషయంలో రాజీ పడమంటూ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. ప్రజాభవన్‌లో మంగళవారం.. గోదావరి-బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నీటి హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. కృష్ణాలో 68 శాతం పరీవాహకం తెలంగాణలో ఉంది. 68 శాతం తెలంగాణకు ఇచ్చి.. మిగిలిన నీళ్లే ఏపీకి ఇవ్వాలి. కానీ 299 టీఎంసీలే చాలని రెండుసార్లు కేసీఆర్ సంతకం పెట్టారు. 299 టీఎంసీలున్నా 220కి మించి ఎప్పుడూ - మిగతా3లో



## పాశమైలారం ఘటన దురదృష్టకరం

- ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుంది
- గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారు
- ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలి




## ఇకపై అన్నిసేవలు ఒకేచోట..!

- భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..!
- భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది

## రేవంత్‌కు జ్ఞానోదయం చేసింది బీఆర్ఎస్ పార్టీయే కదా..

- సీఎంకు హరీశ్‌రావు కౌంటర్..!
- ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బీఆర్ఎస్ పార్టీయే
- ఏపీ అనుమతుల కోసం సీడబ్ల్యూసీకి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా సీఎంకు లేదు
- కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం



హైదరాబాద్

ఏపీ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్ సర్కారును మొద్దునిద్ర నుంచి లేపింది.. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని- మిగతా3లో



## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు

- ఊహాగానాలకు తెరదించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే
- ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉంది
- తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదు
- ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదు



## తమిళనాడులో భారీ పేలుడు..

- 8 మంది మృతి
- 15 మందికి తీవ్ర గాయాలు
- పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

- ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలి
- సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలి
- తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్

తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర - మిగతా3లో

# ఇకపై అన్నిసేవలు ఒకేచోట!




భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని పరిచయం చేరసింది. భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది. కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేరసుకునేందుకు అందుబాటులో ఉన్నది. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స్ ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్‌ఆన్‌మొబైల్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు. ఎం-పిన్, బయోమెటిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఐఆర్‌సీటీసీ ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌ను నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల భారతీయ టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా.. ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు చార్ట్ రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్లు బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది.

# బీహార్‌లో ఇదేమి చోద్యం... 100 కోట్ల రహదారి



**పాట్నా :** బీహార్‌లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటికి వచ్చింది. జెహానాబాద్ జిల్లాలో రూ.100 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో దారుణమైన నిర్లక్ష్యం వెలుగు చూసింది. కొత్తగా రోడ్డు వేసిన అధికారులు.. దాని మధ్యలో చెట్లను తొలగించకుండానే వాటి చుట్టూ రోడ్డు వేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నడిరోడ్డుపై చెట్లు తొలగించకుండానే కొత్త రోడ్డు వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని.. స్థానికులు, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పాట్నా-గయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ జిల్లాలో ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడ 7.48 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డును విస్తరించారు. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి. ఆ తర్వాతే రోడ్డును విస్తరించాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం అలా చేయలేదు. రోడ్డు విస్తరణకు ముందు అటవీశాఖను అనుమతుల కోసం సంప్రదించారు. అయితే చెట్లను తొలగించడానికి 14 హెక్టార్ల భూమిని పరిహారంగా అటవీశాఖ కోరింది. అందుకు అధికారులు ఆ 14 హెక్టార్ల భూమిని ఇవ్వలేకపోయారు. దీంతో అటవీశాఖ చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వలేదు. అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు చెట్లను తొలగించకుండానే అలాగే రోడ్డు వేశారు. రోడ్డు మధ్యలో పెద్ద చెట్లు ఉండగా.. వాటి చుట్టూ రోడ్డును వేశారు. దూరం నుంచి చూస్తే ఆ రోడ్డు పచ్చగా అందంగా కనిపిస్తోంది. కానీ దగ్గరికి వెళ్తే మాత్రం అసలు ప్రమాదం తెలుస్తోంది. ఆ రోడ్డు "జిగ్‌జాగ్ గేమ్" లా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఆ రోడ్డుపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.100 కోట్లతో ప్రమాదకరమైన రోడ్డును నిర్మించిన అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగరాని పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారుజఇంత జరుగుతున్నప్పటికీ ఇంకా అధికారులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించలేదు. రోడ్డు మధ్యలోనే సమస్యను ఉంచారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తోందని.. కానీ ఇలాంటి నిర్లక్ష్యపు పనులతో ప్రజల పణాలను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు. వెంటనే చెట్లను తొలగించి రోడ్డును మంచిగా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ఈ రోడ్డుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అధికారులపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం రోడ్ల కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోందని.. మరోవైపు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భారత్ ఖతర్నాక్ ప్లాన్



**శ్రీహరికోట :** దేశ భద్రత కోసం 2029 చివరిలోపు 52 ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగాలు చేపట్టేలా పనులు వేగంగా పూర్తిచేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), మూడు ప్రైవేట్ కంపెనీలను కేంద్ర సర్కారు ఆదేశించింది. ఇందులో భాగంగా మొదటి ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రయోగించనున్నారు. 52 ఉపగ్రహాల్లో 21 శాటిలైట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించే బాధ్యత ఇస్రోపై ఉంది. మిగతా ఉపగ్రహాలను మూడు ప్రైవేట్ కంపెనీలు తయారు చేస్తాయి. ఆయా ఉపగ్రహాలను త్వరగా లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టేందుకు గడువులను కుదించే పనిలో ఉన్నామని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి. ఉపగ్రహాల తయారీ కోసం ఒప్పందం చేసుకున్న మూడు ప్రైవేటు కంపెనీలకు కూడా ఈ మేరకు ఆదేశాలు అందాయని చెప్పాయి. ఉపగ్రహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆ మూడు కంపెనీలను చెప్పినట్లు తెలిపాయి. రూ.26,968 కోట్ల వ్యయంతో చేపట్టిన స్పేస్ బేస్డ్ సర్వేలెన్స్ (ఎస్‌బీఎస్) ప్రోగ్రాం 3వ దశలో భాగంగా ఈ ప్రాజెక్ట్ జరుగుతోంది. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ 2023 అక్టోబర్‌లో దీనికి ఆమోద ముద్ర వేసింది. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఆధ్వర్యంలో డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ ఈ ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టే మిషన్‌కు నేతృత్వం వహిస్తోందిఎస్‌బీఎస్-3 ద్వారా చైనా, పాకిస్థాన్, హిందూ మహాసముద్ర పరిధిలోని ప్రాంతాలను విస్తృతంగా కవర్ చేస్తారు. తక్కువ రివిజిట్ టైం, మెరుగైన రిజల్యూషన్ దీని లక్ష్యం. అంతరిక్ష వ్యూహాన్ని సైతం మెరుగుపరిచే పనిలో భారత్ ఉంది. ఉపగ్రహాల ప్రాజెక్టుతో పాటు, సైనిక అవసరాల కోసం సమగ్ర అంతరిక్ష వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశీయ కార్టోసాట్ ఉపగ్రహాలు, విదేశీ కమర్షియల్ ఉపగ్రహాల సాయంతో పాకిస్థాన్ సైనిక చర్యలను ట్రాక్ చేశారు. ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మే 12న ఇంఫాల్‌లోని సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో మాట్లాడుతూ.. 10 ఉపగ్రహాలు 24 గంటలు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ ప్రజల రక్షణ, భద్రతకు ఇవి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. భారత్‌కి ఉన్న 7,000 కి.మీ తీరరేఖ, ఉత్తర సరిహద్దులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ కుమార్ గోయెన్‌కా కూడా భారత్ 5 ఏళ్లలో 52 ఉపగ్రహాల కన్స్టిలేషన్ ప్రవేశపెట్టే ప్రణాళికలో ఉన్నట్లు వెల్లడించారు. చైనా సైనిక అంతరిక్ష సామర్థ్యం వేగంగా పెరుగుతోంది. 2020లో 36 ఉపగ్రహాలు ఉండగా, 2024 నాటికి 1,000కు పైగా చేరాయి. వీటిలో 360 ఉపగ్రహాలు ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, రీకానసెన్స్‌కు ఉపయోగపడుతున్నాయి

## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్‌అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్స్‌న? ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమాకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు



కర్ణాటక సర్కారులో త్వరలో నాయకత్వ మార్పు జరగబోతోందని, సిద్ధరామయ్య ను తొలగించి సీఎం పదవిని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు కట్టబెట్టబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఇవాళ కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కావడం ఆ ప్రచారానికి మరింత ఊపు తెచ్చింది. దాంతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆ ప్రచారాన్ని మొగ్గ దశలోనే తుంచేశారు. ప్రభుత్వంలో ఎలాంటి నాయకత్వ మార్పు ఉండబోదని చెప్పారు. తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదని, ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదని చెప్పారు. ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉందన్నారు. రణ్‌దీప్ సుర్జేవాలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమైంది ప్రభుత్వంలో నాయకత్వ మార్పుపై చర్చించేందుకు కాదని, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలపై చర్చించడానికని డీకే చెప్పారు. నాయకత్వ మార్పు జరగనుందంటూ ఎమ్మెల్యే ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఇకపై ఈ అంశాన్ని ప్రస్తావించే ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో భారీ పేలుడు



తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. పటాకుల తయారీ ప్రముఖ కేంద్రం శివకాశిలోని ఓ గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగొచ్చని అధికారులు చెబుతున్నారు. పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ అములుకుంది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని బాణాసంచా గోడౌన్ నిర్వాహకులు చెబుతున్నప్పటికీ.. తరచూ ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

## థాయిల్యాండ్ ప్రధాని షినవత్రాపై వేటు



**థాయిల్యాండ్:** థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాపై వేటు వేశారు. ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఇవాళ ఆ సస్పెన్షన్ విధించింది. పొరుగు దేశం కంబోడియాతో జరిగిన ఫోన్ సంభాషణ కేసులో విచారణ చేపట్టిన కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు 7-2 తేడాతో తీర్పును వెలువరించింది. జూలై ఒకటో తేదీ నుంచి ప్రధాని షినవత్రా సస్పెన్షన్ అమలులోకి రానున్నది. కంబోడియాతో బోర్డర్ చర్చలు నిర్వహిస్తున్న వేళ.. షినవత్రా తన విలువలు మరిచినట్లు కన్జర్వేటివ్ సేనేటర్లు ఆరోపించారు. ప్రధాని ప్రవర్తన వల్లే బోర్డర్ సమస్య మరింత జఠిలమైందని, దాని వల్ల మే నెలలో సీమాంతర ఘర్షణలు చోటుచేసుకున్నట్లు సేనేటర్లు ఆరోపించారు. ఆ ఘర్షణల్లో ఓ కంబోడియా సైనికుడు ప్రాణాలు కోల్పోయాడు. చర్చలకు చెందిన ఫోన్ కాల్ లీక్ కావడంతో షినవత్రాపై ఆరోపణలు నమోదు అయ్యాయి. కంబోడియా రాజకీయవేత్తను అంకుల్ అని సంబోధించడం.. మిలిటరీ కమాండర్‌ను ప్రత్యర్థిగా భావిస్తూ కామెంట్ చేసినట్లు షినవత్రాపై ఆరోపణలు ఉన్నాయి. రాజ్యాంగ తీర్పును సవాల్ చేస్తూ మరో 15 రోజుల్లోగా ప్రధాని షినవత్రా తన వాదనలను వినిపించుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆమె కేసును డిస్మిస్ చేస్తారు. ఈ సమయంలో తాత్కాలిక దేశ ప్రధానిగా.. డిప్యూటీ పీఎం సురియా జున్‌గ్రున్‌గ్రుంగిట్ విధులు నిర్వర్తించనున్నారు. ఒకవేళ పెటంగటార్న్ షినవత్రాను డిస్మిస్ చేస్తే, ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా ఆమె నిలుస్తారు.

# గోదావరి-బనకచర్ల.. కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి

-మొదటిపేజీ తరువాయి

వినియోగించలేదు" అని రేవంత్ చెప్పుకొచ్చారు. "ధన దాహం తీర్చుకోవడం కోసమే కాళేశ్వరం రీ డిజైన్. 38 వేల కోట్ల ప్రాజెక్టుకు ఇప్పటికే లక్ష కోట్లు ఖర్చు పెట్టారు. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారు. మిగిలిన పనుల పూర్తికి మరో లక్ష కోట్లు కావాలి. వరద జలాలను తరలిస్తే ఇబ్బందేంటని ఏపీ వాదిస్తోంది. నికర జలాల్లో మా వాటాపై ఏపీ ఎందుకు అభ్యంతరం చెప్తోంది. మూడో పంట కోసం ఏపీ ప్రయత్నిస్తోంది. మాకు మొదటి పంటకే నీళ్లు లేవు. మా నీటివాటాలపై ఏపీ కూడా సహకరించాలి కదా?. ఇరు రాష్ట్రాల చర్చలకు కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి' అంటూ రేవంత్‌రెడ్డి కోరారు

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అబద్ధాలు చెప్పడం వల్లే అధికారాన్ని కోల్పోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారని ఎద్దేవా చేశారు. అనంతరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులే దొరకలేదని రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం ఆ పార్టీ నేతలు తాపత్రయ పడుతున్నా ఓరని పేర్కొన్నారు. అందుకోసమే నీళ్ల సెంటిమెంట్‌ను వాడుకోవాలని చూస్తున్నారంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నీళ్ల సెంటిమెంటే బీఆర్ఎస్ పార్టీని బతికిస్తోందని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారని అన్నారు. అందుకోసం పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబుతోపాటు తెలంగాణ ప్రభుత్వాన్నీ భూతాలుగా చూపుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని క్షుద్రపూజలు చేసినట్లుగా ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. క్షుద్ర పూజలు చేసే ఫామ్ హౌస్ నాయకుడి పార్టీకి జీవనాధారం ఇదొక్కటే అనుకుంటున్నారన్నారు. అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు.



తెలంగాణ ప్రజల నీటి హక్కులను కాపాడాల్సి ఉందన్నారు రేవంత్ రెడ్డి. నీటితో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని గుర్తుచేశారు. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు శాపంగా మారాయన్నారు. నీళ్లలో జరిగిన అన్యాయమే ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ జలాల విషయంలో రాజీ పడేది లేదని కుండబద్దలు కొట్టారు సీఎం. నీళ్ల కోసం సాంకేతికంగా, రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను కేసీఆర్, హరీశ్‌రావు చూశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అంతా భావించారని.. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారంటూ నిప్పులు చెరిగారు.

గత ప్రభుత్వంలో నీటి హక్కుల కోసం చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో గత ప్రభుత్వ నిర్ణయాలు మనకు గుదిబండగా మారాయని వివరించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాజెక్టులను గత ప్రభుత్వం పూర్తి చేయలేదని గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారన్నారు. ఈ 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో నాటి సీఎం కేసీఆర్ సంతకం చేశారని వివరించారు. అలాగే 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే తమకు ఏ అభ్యంతరం లేదనీ సంతకం చేశారన్నారు. 299 టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారని మండిపడ్డారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సైతం మొగ్గు చూపలేదన్నారు. ఏపీ పూర్తి చేసిన ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత -చేవెళ్లను చేపట్టారన్నారు.

ప్రాణహిత - చేవెళ్లను పక్కన పెట్టి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టారని వివరించారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తి పోశారని గుర్తు చేశారు. 168 టీఎంసీలు ఎత్తి పోసేందుకు రూ.7వేల కోట్ల కరెంట్ బిల్లు ఖర్చయిందని వివరించారు. ఎత్తి పోసిన 168 టీఎంసీల్లో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారన్నారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను బీఆర్ఎస్ నేతలు ఎత్తుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీని బూచిగా చూపి పార్టీని బతికించుకునేందుకు ఫామ్ హౌస్‌లో క్షుద్ర పూజలు చేశారని ఆరోపించారు. గత 10 ఏళ్లలో 220 టీఎంసీలకు మించి సద్వినియోగం చేసుకోలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మన నీటి హక్కులను సద్వినియోగం చేసుకునే వాళ్లమన్నారు. కృష్ణా జలాల హక్కుల కోసం కేసీఆర్ ఏనాడూ పోరాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# పాశమైలారం ఘటన దురదృష్టకరం

**సంగారెడ్డి, :** పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కి వాస్తు ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు మరో మూడు పరిశ్రమలు ఉన్నాయని.. వాటిని సైతం తనిఖీ చేయాలన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు. శిధిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.



# ఊహాజనిత కారణాలు చెప్పకండి

-మొదటిపేజీ తరువాయి

బీమా సౌకర్యం ఉందా? అని సీఎం రేవంత్? రెడ్డి ప్రశ్నించారు.

మానవత్వంతో వ్యవహరించాలి : ఇలాంటి సమయంలో కంపెనీ మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుల నైపుణ్యం గురించి అడిగారు. నైపుణ్యం ఉన్నవారు, లేనివారి వివరాలు ఇవ్వాలని కోరారు. మంత్రులు వివేక్, రాజనర్సింహతో సమన్వయం చేసుకోవాలని అక్కడున్న కంపెనీ ప్రతినిధికి సీఎం సూచించారు.

"ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నారు. ఇప్పటివరకు 36 మంది కార్మికులు చనిపోయారు. 58 మంది కార్మికులు అధికారులతో టచ్‌లోకి వచ్చారు. కొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నాం. ప్రమాద కారణాలు ఇప్పుడే చెప్పలేం. ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేలు తక్షణ సాయం అందిస్తాం" -సీఎం రేవంత్? రెడ్డి

24 గంటలు దాటినా రాని సిగాచీ యాజమాన్యం : బాయిలర్లలో సమస్యలు ఏమైనా గుర్తించారా? సమస్యలను పరిశ్రమ దృష్టికి తీసుకెళ్లారా?అని సీఎం రేవంత్? రెడ్డి ప్రశ్నించారు. ప్రమాద కారణాలను ఊహాజనితంగా చెప్పవద్దని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా పరిశ్రమ యాజమాన్యం రాకపోవడంపై పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యారోగ్య శాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు



నిపుణుల కమిటీతో అధ్యయనం : పరిశ్రమ నిర్వహణ, భద్రతా చర్యలపై వివరాలు సేకరించాలని, ప్రమాద ఘటనను నిపుణులతో అధ్యయనం చేయించాలని సీఎం రేవంత్? ఆదేశించారు. కారణాలు తెలుసుకునేందుకు నిపుణుల కమిటీ నియమించాలని, నిపుణుల కమిటీలో కొత్తవారికి చోటు కల్పించాలని తెలిపారు. ప్రమాద ఘటనపై సిగాచీ కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ఇచ్చే పరిహారం విషయంలో నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధికి సీఎం సూచించారు.

సుమోటోగా : పాశమైలారం ఘటనను రాష్ట్ర మానవ హక్కుల సంఘం సుమోటోగా స్వీకరించింది. జులై 30లోగా పేలుడు ఘటనపై నివేదిక ఇవ్వాలని ఫైర్ డీజీ, సంగారెడ్డి కలెక్టర్, ఎస్పీ, లేబర్ కమిషనర్‌లకు హెచ్?ఆర్?సీ ఆదేశాలు జారీ చేసింది.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన



-మొదటిపేజీ తరువాయి

అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## సిగాచి మృతులకు కోటి రూపాయల పరిహారం: సీఎం రేవంత్



**సంగారెడ్డి:** ఇంతటి ఘోర ప్రమాదం తెలంగాణలోనే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటిదాకా జరగలేదని పటాన్‌చెరు పాశమైలారం ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం సిగాచి ఫ్యాక్టరీ ప్రమాద స్థలిని పరిశీలించి.. అధికారులతో సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సిగాచి ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడం బాధాకరం. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారు. ప్రమాదం నుంచి 57 మంది బయటపడ్డారు. అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నాం. చనిపోయినవారి కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని ఆదేశించాను. ఈ విషయమై ప్రభుత్వం తరపున మంత్రులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించనున్నారు. అలాగే.. తీవ్రంగా గాయపడిన వాళ్లకు రూ.10 లక్షల సాయం అందించాలని ఆదేశించాను. గాయపడి.. కోటుకుని తిరిగి పని చేయలేని స్థితిలో ఉన్నబాధితులకు సైతం రూ.10 లక్షలు కచ్చితంగా ఇప్పిస్తాం. తక్షణ సాయం కింద తెలంగాణ ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు రూ.లక్ష, గాయపడినవాళ్లకు రూ.50 వేలు అందిస్తాం. బాధితులను ఆదుకునేందుకు యాజమాన్యం ముందుకు రావాలి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం మానవత్వంతో అన్ని విధాల ఆదుకుంటుంది. మృతుల్లో తమిళనాడు, బీహార్, జార?ండ్ వాసులు అధికంగా ఉన్నారు. మృతదేహాల స్వస్థలాల తరలింపునకు కూడా ప్రభుత్వం సాయం అందిస్తుంది. మృతుల కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుంది. ..ఇలాంటి ప్రమాదం తెలంగాణలో ఇప్పటిదాకా జరగలేదు. యాజమాన్యాలు ఇక నుంచి భద్రతపై ఫోకస్ చేయాలి. ప్రమాదాలను నివారించాలి. ప్రమాదాలు జరగకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. నిర్లక్ష్యం ఉంటే కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయి. ఇప్పటకే ప్రభుత్వం తరపున అత్యున్నత దర్యాప్తు జరిపిస్తున్నాం అని సీఎం రేవంత్ అన్నారు.

## రేవంత్‌కు జ్ఞానోదయం చేసింది బీఆర్ఎస్ పార్టీయే కదా..

-మొదటిపేజీ తరువాయి



మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఘాటుగా స్పందించారు. గోదావరిలో వెయ్యి టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు చాలు అని చెప్పిన రేవంత్‌కు మిగులు జలాల్లోనూ తెలంగాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది కూడా బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. మళ్లీ అవే పాత అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు డిమాండ్ చేవని ప్రశ్నించారు. చంద్రబాబుపై నువ్వు చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్ బోర్డ్ అవార్డు ప్రకారం.. సీడబ్ల్యూ అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదన్నారు.

ఏపీ అనుమతుల కోసం సీడబ్ల్యూసీకి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా సీఎంకు లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యమన్నారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే రాని బనకచర్ల ప్రాజెక్టు.. ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా? అని ప్రశ్నించారు. మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది రేవంత్ రెడ్డి అంటూ చురకలంటించారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే.. లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బీఆర్ఎస్‌పై చేస్తున్న క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తుందని.. తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నారన్నారు.

# తల్లిదండ్రుల బలహీనతలపై ప్రైవేటు పాఠశాలల వ్యాపారం

- విద్యా ప్రమాణాలు గాలికి వదులుతున్న యాజమాన్యాలు
- నిబంధనలు బేఖాతరు చేస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ అధికారిని
- కంటికి కనిపించని ఆటస్థలాలు
- ఆందోళనలో తల్లిదండ్రులు











తల్లి దండ్రుల ఆశ...ప్రైవేట్ పాఠశాలల పెట్టుబడి...పిల్లల భవిష్యత్ కోసం వారు పడే తపన ప్రైవేట్ పాఠశాలల యజమానులకు కాసులు కురిపిస్తోంది. తల్లిదండ్రుల బలహీనతల పై ప్రైవేటు పాఠశాలలు ప్రతి ఏటా వ్యాపారం చేస్తున్నాయి.ప్రైవేటు ముసుగులో లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. నియంత్రించాల్సిన పాఠశాల విద్యాశాఖ అధికారిని లీలావతి చోద్యం చూస్తోంది.అదే సమయంలో తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది

**మాసాయిపేట,జూలై01(సూర్యరేఖ) :** విద్యా సంస్థలు తెరుచుకుని సుమారు పదిహేను రోజులు పూర్తయింది.మాసాయిపేట మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థలు మాత్రం ప్రభుత్వ నిబందనలు పాటించడం లేదు.విద్యా ప్రమాణాలకు విరుద్ధంగా కోళ్ల షెడ్ల కంటే హీనంగా ఏర్పాటుచేసిన నిర్మాణాలలో ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.వేసవి సెలవులలో ప్రైవేట్ పాఠశాలలు అందమైన బ్రోచర్లు,పిల్లల ఫోటోలను నిలువుట్టదంలా ఫ్లెక్సిల్లో వేసి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నారు. ఆ తరువాత సౌకర్యాల గురించి పట్టించుకోవడం లేదు.ప్రతి సంవత్సరం వేలకు..వేలు ఫీజులు కట్టి అరకొర వసతుల మధ్య విద్యార్థులు చదువులు కొనసాగించాల్సి వస్తుంది.స్కూళ్లలో లిఫ్టులు సౌకర్యం లేదు.10 నుంచి 15 కేజిల బరువున్న పుస్తకాలను మోయడానికి పిల్లలు పడ్తున్న బాధలు అంతా ఇంతా కాదు.అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా గాలికి వదిలివేయడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి.వాస్తవంగా విద్యా వ్యాపారంలో అరితేరిన వారు ఎవరంటే ఎవరైన సరే..ఇట్టే చెబుతారు పలు ప్రైవేట్ విద్యా సంస్థల పేరు.ఈ విద్యా సంస్థలలో ప్రతి ఏటా విద్యా మాటున దోపిడికి పాల్పడుతున్న ఇదేమని అడిగేవారు లేరు.వాస్తవంగా ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు చదువులో చిట్టచివరి అని చెప్పవచ్చు. ఒకరో..ఇద్దరో విద్యార్థులకు పరీక్షల్లో ర్యాంకులు రాగానే వారిని అందమైన బ్రోచర్లు ఫ్లెక్సిలపై నిలువుటద్దంలా చూపి విద్యాలోకాన్ని మాయాలోకంలో విహరింప చేయడం ఈ ప్రైవేట్ విద్యా సంస్థలకు చెల్లింది.కానీ ఈ విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాల విషయంకు వస్తే మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉంటుంది.ఇక విద్యా సంస్థల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు లేకపోగా విద్యాబోధన పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి మాత్రం పీజులను జలగల్లా పీడుస్తూ వేలవేలకు దండుకుంటున్నారు.కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ విద్యా సంస్థలు మండలంలో కొనసాగుతున్నా విద్యాశాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.

**ఇరుకు గదుల్లోనే నలిగిపోతున్న బాల్యం :**

చాలా వరకు పలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇరుకు గదులలోనే విద్యార్థుల బాల్యం మగ్గుతుంది.వాస్తవంగా జీఓ నెంబర్ 1 నిబంధన మేరకు ఒక్కొక్క గది విస్తీర్ణం అనుగుణంగా 10 నుంచి 15 మంది విద్యార్థులు క్లాస్లో ఉండాల్సి ఉంది.ఇటీవల వాటిని మరింత కుదించారు.కాని పలు విద్యా సంస్థలు 30 నుంచి 40 మంది విద్యార్థులను క్లాస్లలో కక్కుతున్నారు.ఇక ఈ విద్యా సంస్థలకు ఎక్కడ కూడ క్రీడా మైదానాలు లేవు.ఇక పాఠశాలలో పీఇటీలు ఉన్నారనే మాటే కాని వారిని ఆయా పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ నేర్పించే వరకే పరిమితం చేశారు. విద్యార్థులకు క్రీడలు దూరమవుతుండగా చదువుల పేరిట వారిని మరింత మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.దీంతో ఆయా విద్యా సంస్థలలో విద్యను అభ్యసించాలంటేనే ప్రస్తుతం విద్యార్థులు భయపడిపోతున్నారు. గాల్లో దీపాల్లా విద్యార్థుల్లో ఆందోళన ఉన్నప్పటికీ కానీ తమ తల్లిదండ్రుల మనస్సు నొప్పించలేక ఇష్టం ఉన్నా. లేకున్నా ఆయా విద్యా సంస్థలలో ఉన్న అన్ని బాధలు భరిస్తూ విద్యను అభ్యసిస్తుండటం గమనార్హం.

**మౌళిక వసతులు ఏవి :**

ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎక్కడ కూడ కనీస మౌళిక వసతులు లేవనే చెప్పవచ్చు.విద్యాశాఖ పొందుపరిచిన మేరకు జీవో నెంబర్ 1247 మేరకు ఆయా విద్యా సంస్థల్లోని క్లాస్ తరగతులకు తగిన విస్తీర్ణం మేరకు ఉండాలి.కాని ఇలా ఎక్కడ లేవు. చాలచోట్ల అనుమతులు లేని భవంతులను అద్దెకు తీసుకొని వాటిలో విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు.ఇక విద్యా సంస్థలలో వచ్చే ఆదాయన్ని వాస్తవంగా 20 శాతం ఆయా విద్యా సంస్థల అభివృద్ధికి వినియోగించి,50 శాతం ఆయా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల జీతాలు,ఇతర సిబ్బంది జీత భత్యాలకు వినియోగించాలి.అయితే ఇక్కడ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు.ఆయా ప్రైవేట్ సంస్థలలో పేరుకే కనీస విద్యార్హత కలిగిన టీచర్లు ఉన్నారే కానీ,ఎక్కువ శాతం డిగ్రీ చదివిన వారే విద్యార్థులకు చదువులు చెబుతుండటం గమనార్హం.విద్యాశాఖ రికార్డులు మాత్రం వీరికి వేతనం రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నా, వాస్తవ విషయంకు వచ్చే సరికి రూ.6 వేల నుంచి రూ.10వేలకు మించి ఇవ్వడం లేదు.ఇక పిఎఫ్,ఈఎస్ఐ మాట దేవుడెరుగు.

**ఇంత జరుగుతున్నా పట్టించుకోని విద్యాశాఖ :**

మాసాయిపేట మండలంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్య మాటున జరుగుతున్న దోపిడిని పట్టించుకునే స్థితిలో విద్యాశాఖ లేకపోవడం విమర్శలకు కారణమవుతుంది. కనీసం ఆయా విద్యా సంస్థలలో లోపాలను ఎత్తిచూపుతూ అటు విద్యార్థి సంఘాలు,ఇటు పత్రికల్లో వస్తున్న కథనాలను చూసైనా విద్యాశాఖ అధికారులకు గుండె కరగడం లేదు.కనీసం ఆయా విద్యా సంస్థల వద్దకు వెళ్లే ధైర్యం కూడా వారిలో కనిపించడం లేదు.ఇప్పటికే పలు ఆరోఫణలు వచ్చినా మండల విద్యాశాఖ అధికారి కనీసం పరిశీలించిన దాఖలాలు లేవు.

# సంపాదకీయం

## సర్కారు కళాశాలలపై నమ్మకం సన్నగిల్లుతోందా?

ఒకప్పుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ లభించాలంటే చాలా కష్టపడాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రయివేటు, కార్పొరేట్ విద్య అంతకంతకూ పెరుగుతోంది. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లకు కొదవలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లోనే ఈ పరిస్థితి ఉంది. అందులో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అలాగే ప్రభుత్వ రంగంలోని హైస్కూల్స్, జడ్పీ స్కూళ్లతో ప్రభుత్వ కళాశాల మధ్య సమన్వయం కూడా తగ్గిపోతోంది. ఈ ప్రభావం కళాశాలల్లో విద్యార్థులు తగ్గడానికి కారణమవుతోంది. దీంతోపాటు చాలామంది విద్యార్థులు క్రమంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి ప్రయివేటుకు, కార్పోరేట్‌కు ఇంటర్ విద్య నెట్టివేయబడిన పరిస్థితి కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతంలో హైస్కూల్ విద్య వరకు చదివిన విద్యార్థులు, డ్రాపౌట్ అవుతూ ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్ చదవటం లేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన వారు కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా, చాలామంది విద్యార్థులు వారి కుటుంబంలో వారు మాత్రమే ప్రభుత్వ ఇంటర్ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత వారు ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లవైపు మొగ్గుచూపడం ఎక్కువగా ఉన్నది. దీనికి ఉన్నత విద్యారంగంలో వచ్చిన మార్పులు కూడా ఒక కారణం. నూతన ఆర్థిక విధానాల ప్రభావం కూడా కొంత ప్రభావం చూపింది. కార్పోరేట్ కళాశాలల ప్రచారం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లుతోంది. దీన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అది చేయకపోవడం వలనే రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు తమ పిల్లల చదువులకు అప్పులు చేసి అవస్తలు పడుతున్నారు. కార్పొరేట్ మాయలో పడి తమ కుటుంబ వార్షికాదాయంలో అత్యధిక డబ్బు చెల్లిస్తూ నష్టపోతున్నారు. ఈ యాజమాన్యాలకు పాలకులతో అత్యంత సన్నిహిత రాజకీయ సంబంధాలు ఉన్నాయి! ప్రభుత్వ విధానాలు నిర్ణయించే ఈ నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కార్పో రేట్, ప్రయివేటు కళాశాలల నిర్వహణలో భాగస్వామ్యమవుతున్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో ఇంటర్మీడియెట్ ఒక పెద్ద వ్యాపార వస్తువుగా మారిదంటే దానికి కారణం పాలకుల మద్దతే! దీంతోనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తం సంపాదించే మార్గంగా కార్పోరేట్ కళాశాలల యాజమాన్యం మారిపో యింది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులే 99 శాతం మంది చేరుతున్నారు. ఉన్నత వర్గాల వారు చేరటం లేదు. ఇందులో పౌర సమాజం, ప్రజల భాగస్వామ్యం తగ్గుతోంది. రాష్ట్రంలో గత 2024 -25 విద్యా సంవత్సరంలో సుమారు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9,97,012 పైగా విద్యార్థులు వివిధ మేనేజ్‌మెంట్ల నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో మొత్తం సుమారు 3019 (వివిధ మేనేజ్‌మెంట్‌ల)లో 424 ప్రభుత్వ జూనియర్ కళాశాలల (ప్రస్తుత విద్యా సంవత్సరంలో 440 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు) సుమారు జనరల్, ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో కలిపి లక్షా 70 వేల మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం 9,97,012 మంది వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వం విద్యారంగంలో మార్పులు తీసుకురావడం కోసం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించాల్సిన అంశం. రాష్ట్రంలో సుమారు పదిలక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్న ఉన్నత విద్యలో కీలకమైన ఇంటర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం మంచి విషయం. అయితే ఇంటర్ విద్యను కార్పోరేట్ శక్తుల నుంచి కాపాడి అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 కమిషన్‌కు పలు సూచనలు చేసింది.అందులో ముఖ్యమైనవి ఏమిటంటే? ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ బోధనలో పటిష్టమైన ప్రణాళికలుండాలి. సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను, సిలబస్‌ను మార్చాలి. ఒకేషనల్ విద్యలో కొత్త కోర్సులకు ప్రాధాన్యతనివ్వాలి. ఆర్ట్స్ కోర్సులు చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్ అవకాశాలు ఉండే విధంగా సిలబస్‌ను మార్పుచేసి ప్రణాళికలు రూపొందించాలి. కళాశాలలకు లాభార్జన దృష్టితో కాకుండా దీర్ఘకాల సమాజాభివృద్ధి దృష్టితో చూసి నిధులివ్వాలి. రాష్ట్ర బడ్జెట్‌లో పదిహేను శాతం నిధులు కేటాయించాలి. విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌లు ప్రతినెలా అందించాలి. మధ్యాహ్నం భోజన పథకం కూడా ప్రవేశపెట్టాలి. విద్యార్థినీ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి. ఇది లేకపోవడం వలన చాలామంది బాలికలు పదోతరగతి వారి గ్రామంలోనే చదువుకొని, ఆ తర్వాత ఉన్నత చదువులు చదవలేక డ్రాపౌట్ అవుతున్న పరిస్థితి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు (కామన్ యూనిఫామ్) ఏకరూపు దుస్తులు పంపిణీ చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అటెండెన్స్ ప్రతిరోజు వారి తల్లిదండ్రులకు సెల్ ఫోన్‌కు మెసెజ్ ద్వారా పంపించేటట్లు ఆధునిక పరికరాలు అందచేయాలి. విద్యార్థుల ప్రగతి నివేదన రిపోర్టు (ప్రోగ్రెస్ కార్డు) ప్రతినెలా తల్లిదండ్రులకు ఇవ్వాలి. కళాశాల అధ్యాపకుల్ని ప్రభుత్వ యాజమాన్యంలోని హైస్కూళ్లకు నోడల్ ఆఫీసర్‌గా కేటాయించాలి. హైస్కూల్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులతో సమన్వయంగా ఉండాలి. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి హైస్కూల్ కళాశాల మధ్య సమన్వయం పెంచుకుని, వివిధ రకాలైన యాక్టివిటీస్ సంబంధిత జూనియర్ కళాశాల నుంచి పదోతరగతి విద్యార్థులకు పరిచయం చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి గురించి అయా నియోజకవర్గం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మూడునెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల మానసిక, శారీరక వికాశానికి తరచుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించాలి. జిల్లాలో ఇంటర్ విద్యను పర్యవేక్షించడానికి 26 మంది డి.ఐ.ఇ.ఓ. (డిస్ట్రిక్ట్ ఇంటర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్) పోస్టులను మంజూరు చేసి వెంటనే భర్తీ చేయాలి.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమారు 36 జూనియర్ కళాశాలలకు ప్రిన్సిపాల్ అండ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల్ని కేటాయించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక లేదా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకుండా శాశ్వత ప్రాతిపదికన నియామకాలు ఉండాలి. క్రమబద్ధీకరణ కాకుండా ఆగిపోయిన ఒకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి. గెస్ట్ ఫ్యాకల్టీకి రెమ్యునరేషన్ పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతి జూనియర్ కళాశాలలో స్వీపర్, స్కావెంజర్‌ను నియమించాలి. ప్రతి కళా శాలలో విద్యార్థినీ, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలి. ప్రహరీ, గేటు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్ మొదలగు కోర్సులకు సరైన విధంగా నిర్వహించాలి.ప్రభుత్వ ఇంటర్ విద్య సమూల ప్రక్షాళన జరగాలంటే, విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరగాలంటే ప్రభుత్వం ఈ సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# మాదిగల హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించారు

**ఎన్.వై అశోక్ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేస్తాం డబిల్ పురం పరశురాం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూలై01(సూర్యరేఖ) :** ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 7వ తేదిన ప్రతి గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు,జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్.వై అశోక్ మాట్లాడుతూ..మాదిగల హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించారని అన్నారు.సమాజంలో ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నెల 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల మాజీ అధ్యక్షుడు నాయకుడు డబిల్ పురం పరశురాం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన కమిటీల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డబిల్ పురం పరశురాం మాదిగ,రామకృష్ణ మాదిగ,జీడిపల్లి బాలకృష్ణ మాదిగ,సంబు ప్రభాకర్ మాదిగ,బాలనర్సింహ మాదిగలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగంకు సన్మానం



**కామారెడ్డి,జూలై 01(సూర్యరేఖ)** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.ఆర్.కె జూనియర్,ఒకేషనల్ కళాశాలలో కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగంను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్కె విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల దాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ... ప్రపంచంలో డాక్టర్లకు మాత్రమే భగవంతుని స్థానాన్ని ఇవ్వడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.కరోనా వ్యాధి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రయత్నించి కొందరు డాక్టర్లు కరోనా వ్యాధికి బలి కావడం జరిగిందని,వారి సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ...విద్యార్థులు చిన్నప్పటినుండే ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని,దానిని సాధించడం కోసం సరియైన ప్రణాళిక,దృఢ సంకల్పం,కష్టపడే స్వభావం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా అధిరోహించవచ్చునని సూచించారు. డాక్టర్ వృత్తిలోకి రావాలనుకునే విద్యార్థులు ఇప్పటినుండి సహనం,ఓపిక కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,డీన్ నవీన్ కుమార్ అధ్యాపకులు ప్రసన్న, శ్రీవాణి సంజ్యోతి శ్రీనివాస్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ హుండీ లెక్కింపు

ఆదాయం రూ.3,29,262 లక్షలు



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 01(సూర్యరేఖ)** చారిత్రాత్మక గోల్కొండ కోటలో వెలసిన జగదాంబిక మహాంకాళీ ఎల్లమ్మ తల్లికి భక్తులు సమర్పించిన కానుకలు దేవాదాయశాఖ ఈ.ఓసి.వసంత,ఇన్స్పెక్టర్ బి.శూరేఖ,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పాలకమండలి సమక్షములో మంగళవారం హుండీని లెక్కించడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు మాట్లాడుతూ...భక్తులు సమర్పించిన అమ్మవారి హుండీ లెక్కించగా వచ్చిన ఆదాయం 3 లక్షల 29 వేల 262 రూపాయలు వచ్చినట్టుగా ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నరేష్,వృత్తి పనివారల సంఘం అధ్యక్షులు శివ శంకర్ ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్ ప్రదీప్ కుమార్ సింగ్ జోగి యాదగిరి డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరి ప్రాణాలనో కాపాడుతున్నారు

అంబటి శ్రీనివాస్.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 01(సూర్యరేఖ)** జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో కోవిడ్ ముందు నుంచి సేవలందిస్తూ గుడిమల్కాపూర్ కార్వాన్ లోని ప్రజలకు మెరుగైన వైద్యం, మందులను అందజేస్తూ ఎల్లవేళలా ప్రజలకు డాక్టర్ శ్రీకాంత్ అందుబాటులో ఉండి ప్రజల మన్ననలు పొందుతున్నాడు.దీంతో డాక్టర్ శ్రీకాంత్ ను శాలువతో సన్మానించి మిఠాయిలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ నిపుణులుగా వారు సమాజానికి అందించే సేవలు వైద్యాన్ని వృత్తిగా కాకుండా..దానినో బాధ్యతగా తీసుకుంటూ ప్రజలకు సేవలు అందిస్తోన్న వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి..ఎందరి ప్రాణాలనో కాపాడుతున్న వారందరి సేవలు గుర్తించడమే లక్ష్యంగా డాక్టర్ల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు అనిల్ కుమార్,రంగ్రేజీ నర్సింగ్,నేతాజీ సింగ్ త్రిలోక్ యాదవ్,ప్రవీణ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షులుగా ఎన్.రామచందర్ రావు

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 01(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది ఏబీవీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు ఎంపికయ్యారు.కేంద్ర మంత్రి,బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి శోభా కరంద్లాజే ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు.మన్నెగూడలో జరిగిన సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. వేదిక వద్ద ర్యాలీగా వచ్చిన నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎంపీలు ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ,పార్టీని పటిష్టం చేస్తారన్న ఆశాభావం వ్యక్తమైంది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ కేసీఆర్ ఎవరి దయాదాక్షిణ్యాలతో తాము గెలవలేదని అన్నారు.ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు వెళ్తామని,బీజేపీపై అర్థం పర్థం లేకుండా కామెంట్స్ చేస్తున్న సన్నాసులకు



సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదని అన్నారు.సమాధానం చెప్పుకునే అవసరం నా తెలంగాణ ప్రజలకు మాత్రమేనన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలకు అండగా నిలిచి వారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎవరు అధ్యక్షులుగా ఉన్నా మనమంతా ఐక్యమత్యంతో అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీ అధ్యక్షుడు




అయినంత మాత్రాన మాకేమి కిరీటాలు రావని బాధ్యతలన్ని అధ్యక్షుడిపైనే వదిలేసేది లేదన్నారు. ఇంత కాలం సమిష్టిగా పని చేశామని ఇకపై కూడా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీజేపీలోని మనమంతా ఐక్యమతంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటి వరకు మనమంతా సమిష్టిగా ముందుకు వెళ్లామని ఇకపై రామచందర్ రావు నాయకత్వంలోనూ కలిసిమెలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు

## సైనికుల ఇంటి ముందు జాతీయ జెండా ఉండేలా చూడాలి:

మాజీ ఆర్మీ సిఐ



**కామారెడ్డి,జూలై 01(సూర్యరేఖ)** ప్రతి సైనికుని ఇంటి ముందు జాతీయ జెండా ఉండేలా చూడాలని మాజీ ఆర్మీ సిఐ శివనాథుల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం తాడ్వాయి మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మోడెగామ సుశీల - సిద్దిరాములు చిన్న కుమారుడు ఆర్మీ సైనికుడైన మోడెగామ స్వామి (కిరణ్)తో పాటు కుటుంబ సభ్యులకు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. దేశాన్ని కాపాడే ప్రతి సైనికుని ఇంటి ముందు గుర్తుగా జాతీయ జెండా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.కుటుంబానికి ధైర్యాన్నిచ్చి వారి కుటుంబీకులను ఇబ్బందులకు గురి చేయొద్దని, వారిని గౌరవించాలని సూచించారు.అనంతరం సైనికుడు స్వామితో పాటు కుటుంబ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ రాములు,హెచ్ఏయుఏ రాజు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అభినందనీయం..

డాక్టర్ డే సందర్భంగా బెల్లంపల్లి సింగరేణి హాస్పిటల్ డాక్టర్లకు సన్మానం..



**బెల్లంపల్లి,జూలై 01(సూర్యరేఖ)** కరోనా సమయంలో వైద్యుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు.బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మంగళవారం డాక్టర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మధు కుమార్,మరో వైద్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలి..

గున్నాల రంగారెడ్డి.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 1(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం యందలి అసిఫ్ నగర్,గోల్కొండ మండలాల పరిధులలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఫలితం శూన్యమన్నారు. వందలాదిమంది వృద్ధులు వికలాంగులు, వితంతువులు,పెన్షన్లకు అర్హులై ఉన్న దరఖాస్తులు చేసుకున్న మంజూరీ చేయకపోవడం అన్యాయం అన్నారు.వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో కార్వాన్ నియోజకవర్గంలో అనేక బస్తీలు, కాలనీలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వరద నీటితో బురద పేరుకొని ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు.పేదల నివసించే బస్తీలు,కాలనీలో దోమలు ఈగలు క్రిమి కీటకాలతో అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్న కనీసం వైద్య శిబిరాలు సైతం ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. దోమల మందు పొగ కూడా రాజకీయ నాయకుల చెప్పు చేతల్లో అధికారులు,సిబంది పనిచేస్తున్నారని గున్నాల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ సీబ్బంది కార్వాన్ నియోజకవర్గంలో మూసిపరీవాహక పరిసర ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాల ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని,అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ వర్తింపచేయాలని లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని గురికాక తప్పదని గున్నాల రంగారెడ్డి హెచ్చరించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి..





**రూ.1.15 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై 01(సూర్యరేఖ)** నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ మంగాపురం తిరుమలనగర్ వెంకటేశ్వరనగర్ కాలనీలలో రూ.1.15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ,నిత్యం మీకు అందుబాటులో ఉంటానని,ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ... డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ. రూప,ఏ.ఈ. లింగారావు వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్,కాలనీల పెద్దలు దుర్గారెడ్డి నారాయణరెడ్డి ప్రభు,శేషరాజు సుదర్శన్ అశోక్ రెడ్డి,వేణుగోపాల్,శ్రీనివాస్ గౌడ్ కొండయ్య మల్లేష్ గౌడ్,అమరేంద్ర బాబు దాస్ జైపాల్ నాయుడు ముత్యం వెంకన్న, దేవరకొండ ప్రసాద్ శ్రీను శ్రీపతి వీరభద్రరావు దాస్, చక్రవర్తి,బేతి పాండు రాఘవులు,సురేష్ బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే గుమ్మడి జంపాల్ రెడ్డి,ఉల్లెం బాలరాజు,సాయికుమార్ ముదిరాజ్ నవీన్ గౌడ్ చారి బాలయ్యగౌడ్ శివాజీ,రామకృష్ణ, పూస రమేష్ కుమార్ హరినాథ్ రెడ్డి,భూపాల్ గౌడ్, అమర్నాథరెడ్డి దండెం నరేందర్ నిసార్ అహ్మద్ గోరి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి





**విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ ఎస్.ఈ చంద్రశేఖర్**

**నార్సింగి,జూలై 01(సూర్యరేఖ)** విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తలు విధిగా తీసుకొని ముందుకు సాగాలని సైబర్ సిటీ సర్కిల్ ఎస్ఇ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం ఇబ్రహీంబాద్ విద్యుత్ డివిజన్ పరిధిలోని నిక్నాపూర్లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ భద్రత వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లైన్ క్లియర్ పొందిన పిదపనే లైన్లపై పని చేయాలని హెల్మెట్,సేఫ్టీ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రాణాలు కాపాడటంలో ఎర్తింగ్ అతి ముఖ్యమైనదని,కనుక పని ప్రారంభించే ముందు ఎర్త్ తప్పకుండా వాడాలన్నారు.రెండు ట్రాన్స్ ఫార్మర్ల నుండి ఎల్.టి.ఫీడర్లు ఒకే స్థంభం వద్దకు వచ్చినపుడు "అపాయము" "డబుల్ ఫీడరు" అను బోర్డు తప్పనిసరిగా పెట్టాలని పనిలో ఉన్నప్పుడు సెల్ఫోన్ వాడొద్దని మత్తు పదార్థాలు సేవించొద్దని, అది సేవించిన వారికేగాక ఇతరులకు కూడా నష్టం కలుగుతుందన్నారు.మీ అజాగ్రత్తవల్ల మన సంస్థకే గాక,మీ కుటుంబానికి కూడా దూరమవుతారని ఈత బోధ చేశారుఈ సందర్భం గా విద్యుత్ అధికారులు ఉద్యోగులు జాగ్రత్తలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మోకిలా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మేడి రమేష్ ఇబ్రహీం బాగ్ అసిస్టెంట్



డివిజనల్ ఇంజనీర్ అంబేద్కర్ చేవెళ్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజేష్ అసిస్టెంట్ ఇంజనీర్లు హేము నాయక్ ప్రదీప్ శివరామకృష్ణ కోటేశ్వర రావు, ప్రవీణ్ మణికంఠ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించిన కార్మిక సంఘాల నేతలు**

**ఉప్పల్,జులై 01(సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా ఈనెల జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. సీఐటీయూ,ఏఐటీయూసీ,ఐఎన్ టి యుసి,బిఆర్ టియు సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జే.వెంకన్న జంగయ్య, లాలు కృష్ణ, గంగారాం ఊర్మిళ ఆంజనేయులు వెంకటేష్ స్వామి మురళీమోహన్ ఏఐటియుసి ఎన్ఆర్ బి జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి,బిఆర్ టియు ఉప్పల్ సర్కిల్ ఇంచార్జి తిప్పని సంపత్ కుమార్ నాయకులు సుభాష్ ఐఎన్ టియుసి నాయకులు ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## శ్రీకాంత్ అంత్యక్రియలకు తన వంతు ఆర్థిక సహాయం అందించిన

**కాంగ్రెస్ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని)**



**కొల్చారం,జూలై 01(సూర్యరేఖ)** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి వడ్డెర కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన సంపాంగి శ్రీకాంత్ సోమవారం మధ్యాహ్నం మెదక్ మండలం, మంబోజిపల్లి శివారులో గల నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఎదుట రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని)శ్రీకాంత్ అంత్యక్రియల కోసం మృతుని కుటుంబ సభ్యులకు మానవత్వ దృక్పథంతో తన వంతుగా రూ.5వేలు, కొమ్ముల రాజా గౌడ్ రూ.2500 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, గ్రామ ప్రజలు,వడ్డెర కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ఉప్పర్ పల్లిలో ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మతల్లి కళ్యాణ మహోత్సవం..



**రాజేంద్రనగర్,జులై 01(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్ పల్లిలో రేణుకా ఎల్లమ్మ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీరేణుక ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేణుకా ఎల్లమ్మదేవికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఎల్లమ్మతల్లి దయతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలంతా సంతోషంగా సుభిక్షంగా ఉండాలని తల్లిని వెదుకున్నానని తెలిపారు. పూజా కార్యక్రమాలలో బొక్క ప్రభాకర్ రెడ్డి,పలుగు చెరువు మహేష్ శ్రావణ్ కుమార్,అనుముల జాన్ పాల్,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేద్దాం..

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,జూన్ 01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు శ్రీమల్లికార్జున్ కార్ గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.మల్లికార్జున కార్ గేతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుండి 600 మంది నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీ,అనుబంధ సంస్థల నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోని శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్,పంపరి లక్ష్మణ్ రాజాగౌడ్,గంగాధర్ పడి హార్ కిరణ్ కుమార్,సుధాకర్ ఉన్నారు.

# మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకి చేయూత




**చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్..**
**విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టడీ మెటీరియల్, ప్లేట్లు అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై 01(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ లు హాజరయ్యారు. చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచి న విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణిలకు బ్యాచ్ లను,ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమద్వితీయ, తృతీయ శ్రేణిలకు,బ్యాచ్ లను విద్యార్థులకు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి అధ్యాపక బృందం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమం నాయకులు,మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..




**నిజాంపేట,జులై01(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సుజాత రూ.26 వేలు బెజమైన రాకేష్, కు రూ.60, వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,చేతుల మీదుగా అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు వరం అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ డే సందర్భంగా చెట్ల మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు




**నిజాంపేట,జులై01(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా రామయంపేట లైన్స్ క్లబ్,ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియన్ ఆధ్వర్యంలో చెట్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రామాయంపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి మాట్లాడుతూ.. లయన్స్ గవర్నర్ అమర్ నాథ్ ఆదేశానుసారం శుభ్ ఆరంబ్ కార్యక్రమంలో భాగంగా చెట్ల మొక్కలు నాటమన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ టీంసభ్యులు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో జిమ్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. గ్రామస్తులంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు యోగా కార్యక్రమాలు ఆరోగ్యపరమైన వ్యాయామాలు చేయడంపై జిమ్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రామయంపేట లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,లయన్స్ క్లబ్ సెక్రటరీ తిరుపతి గౌడ్ కోశాధికారి జిపి.స్వామి వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ గుడ్ల శ్రీకాంత్ వినయ్ గౌడ్,నాయిని వెంకటేశం యాదగౌడ్ అరుణ్ కుమార్,శ్రీకాంత్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అనంతయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జూలై 01(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డినగర్ కి చెందిన ఆటో యూనియన్ నాయకులు అన్యం అనంతయ్య అకాల మృతి చెందారు.వెంకట్ రెడ్డినగర్ ఆటో యూనియన్ నాయకునిగా 35 ఏళ్ల పాటు ఆటో డ్రైవర్లకు అండగా నిలిచారు.అకాల మృతి చెందిన అనంతయ్య పార్థివ దేహానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ నివాళులర్పించారు.అనంతయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్,రఘు పటేల్,గణేష్,సంపత్ కాలనీ వాసులు,ఆటో యూనియన్,నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్ ఐడి కార్డుల పంపిణీ..



**నిజాంపేట,జులై01(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందగోకుల్ ప్రభుత్వ ఎంపీయుపిఎస్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలు ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డులు అందించామన్నారు.ప్రైవేట్ పాఠశాలలు దీటుగా విద్యను అందిస్తున్నామని,ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దశరథం గణేష్,షాదుల్లా హుస్సేన్,సౌమ్య,గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి స్కూల్ చైర్మన్ నర్మదా,వివోఏ మంగ,తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య సమస్యలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..




**రామయంపేట,జులై 01(సూర్యరేఖ)** ఆరోగ్య సమస్యలతో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో జరిగింది.స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం. రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల స్వామి (35) వ్యవసాయ పనులతో పాటు అప్పుడపుడు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు.గత రెండు సం: క్రితం పొలం వద్ద చెట్లు నరుకుతుండగా ప్రమాదవశాత్తూ కింద పడడం వల్ల గాయల పాలయ్యాడు.అప్పుడు గాంధీ ఆసుపత్రి,నిమ్స్ ఆసుపత్రులలో గాయాలకు శస్త్ర చికిత్స జరిగిన పూర్తిగా ఆరోగ్యం కలగ లేదు.అప్పటి నుంచి ఆరోగ్య విషయంలో బాధ పాడుతూ ఉండేవాడు.30 జూన్, సోమవారం తన పెద్ద కుమారుడు దుర్గాప్రసాద్ చదివే నార్సింగిలోని వసతి గృహానికి ఆటోలో వెళ్లి ఆసుపత్రికి తీసుకుని వెళుతున్నానని చెప్పి నార్సింగి - మీర్జాపల్లి రోడ్డుపై ఆటోను నిలిపాడు. అక్కడ పురుగుల మందు తాగి కుమారుడు దుర్గాప్రసాద్ కూర్చుని ఉన్న ఆటో వద్దకు వచ్చి వాంతులు చేసుకున్నాడు.విషయాన్ని గమనించిన దుర్గాప్రసాద్ తన తల్లి అయిన ఏర్పుల లావణ్యకు తెలిపి 108 వాహనంలో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 10 గం ప్రాంతంలో మృతి చెందాడు.మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

### యు.పి.హెచ్.సి కార్వాన్1లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 01(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం యందలి యుపిహెచ్ సి కార్వాన్ 1లో ఎఎన్ఎమ్ లు డి.లలిత అరమ్ జ్యోతి ఎన్.ఉమమహేశ్వరి,డిఈఓ టి.సరిత,స్టాఫ్ నర్స్ లక్ష్మి సారద్యంలో జాతీయ డాక్టర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో పిణీచేసే డాక్టర్ శ్రీకాంత్‌ను శాలువతో సన్మానించి,పుష్పగుచ్చం అందజేసి,కేక్ కట్ చేసి,మిఠాయిలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఆశా శశికళ రాధిక ఆది లక్ష్మి చంద్రకళ విజయలక్ష్మి సంగీత పి.సంగీతమాధవి స్వప్న సంధ్యా రాణి అన్నపూర్ణమ్మ రాణి బాయిసునీత ఫాతి మా బీ,జ్యోతి సరిత స్వరూప బాలమణి తదితర వైద్య సిబంది పాల్గొన్నారు

# ఈ రోడ్లపై ప్రయాణం చేయలేం.!





**సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి బజార్ ఏరియా మార్కెట్ వరకు రోడ్ల దయనీయ స్థితి..**
**బెల్లంపల్లి మండల లీగల్ సర్వీసెలో ఫిర్యాదు చేసిన బెల్లంపల్లి న్యాయవాది నల్లుల సంగీత**

**బెల్లంపల్లి,జులై 01(సూర్యరేఖ)** బెల్లంపల్లి సింగరేణి ఏరియాలో రహదారులు పలుచోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఆ గుంతల్లో నీరు చేరి మరింత అధ్వానంగా తయారవుతున్నాయి.రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ...పట్టణంలో రోడ్లు పెద్ద గుంతలతో నిండి ఉన్నాయని,దీని వలన అన్ని రకాల వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని, రాత్రిపూట నిలిచిన నీటి గుంతలు కనిపించకుండా ఉండడం వల్ల ద్విచక్ర వాహనదారులు నియంత్రణ కోల్పోయి తీవ్ర గాయాలపాలై,ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని,వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్ల సమస్యను పరిష్కరించడంలో రోడ్లు భవనాల (ఆర్ బి)శాఖ బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నవి ముఖ్యంగా బెల్లంపల్లి కోర్టు ముందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి,కోర్ట్ ముందు రోడ్డు వంపు కలిగి ఉండడంతో వాహనాలు అధిక వేగంతో తిరగడంతో పాదచారులకు,కోర్టు ప్రాంగణంలోకి ప్రవేశించే బయటకు వచ్చే వ్యక్తులకు,రహదారి వినియోగదారులకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని కాబట్టి అధిక వేగాన్ని తగ్గించడానికి, కోర్టు సమీపంలో వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుకు ఆర్ బిశాఖ అధికారులతో సహా సంబంధిత అధికారులను ఆదేశించాలని లేఖలో కోరినట్లు పిటిషనర్ బెల్లంపల్లి న్యాయవాది నల్లుల సంగీత పేర్కొన్నారు. ప్రతివాదులు:గా డీఈ,రోడ్లు భవనాల శాఖ బెల్లంపల్లి మంచిర్యాల డివిజన్.బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ చేర్చారు.

# కొత్తకుర్మ సత్తయ్య జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ





**తుర్కయంజాల్,జూలై 01(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మండలంలోని కమ్మగూడ ప్రాంతంలోని ఎం.పి.పి.ఎస్ శ్రీనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో టీజీకాబ్ వైస్ చైర్మన్ డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కొత్తకుర్మ తిలక్ పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ పాఠశాల కోసం సౌండ్ బాక్స్‌ను అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కొత్తకుర్మ తిలక్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కాంగ్రెస్ నాయకుడు మేతరీ శంకర్,పాఠశాల ఉపాధ్యాయులు అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి

**కామారెడ్డి,జూలై 01(సూర్యరేఖ)** మున్నూరుకాపు నాయకుడిని వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు పర్చాలని మున్నూరుకాపుల అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్. సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేసింది.సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్ సీ.విఠల్,రౌతు కనకయ్య,బొంతు రాంమోహన్ మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితర ప్రముఖులు హాజరై పలు అంశాలపై సమాలోచనలు జరిపారు.రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపు నాయకుడు లేకపోవడం విచారకరమని,గతంలో ఏనాడు కూడా ఇటువంటి పరిస్థితి దాపురించలేదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.తమ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని వెంటనే మంత్రిమండలిలోకి తీసుకుని ప్రాధాన్యత కలిగిన శాఖను కేటాయించాలని,స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా,ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూరుకాపు ప్రముఖులు డిమాండ్ చేశారు.తమ సామాజిక వర్గానికి చెందిన అధికారులకు ఏ మాత్రం ప్రాధాన్యత లేని శాఖలిచ్చి ప్రభుత్వ పాలనకు దూరం పెట్టడమే కాక ఏసీబీ దాడులతో భయభ్రాంతులకు గురి చేయడాన్ని సమావేశం తప్పుబట్టింది.రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులను మరింత ఐక్యం చేస్తూ చైతన్యపరుస్తూ సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని సమావేశంలో మాట్లాడిన వక్తలు అభిప్రాయ పడ్డారు.ఇందులో భాగంగా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాలని హైదరాబాద్ నగరం లో భారీ బహిరంగ సభను జరపాలని ఇతర బీసీ కులాల వారితో స్నేహం పెంచుకుంటూ రాజ్యాధికారం వైపు ముందుకు సాగాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,కోశాధికారి కంచె సత్యనారాయణ కార్యనిర్వహక అధ్యక్షులు బుక్కా వేణుగోపాల్ డాక్టర్ జే.ఏన్.వెంకట్,చల్లా హరిశంకర్,మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క,నాయకులు ఉప్పు రవీందర్,వాసాల వెంకటేశ్వర్లను శాలువాలతో సత్కరించారు. సంఘం ఎన్నికలను పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల ప్రధానాధికారి జే.డీ.లక్ష్మీనారాయణ అధికారులు మంగబాబు,ఎర్రా నాగేంద్రబాబు న్యాయ సలహాదార్లు లవంగాల అనిల్,ఊసా రఘులను సమావేశానికి హాజరైన వారంతా అభినందించారు.



## ఈనెల 4న జై బాపు జైభీమ్ జై సంవిధాన్ సభ..

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,జూలై01(సూర్యరేఖ)** ఈనెల 4న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి నేతలతో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సభకి జైబాపు జైభీమ్ జై సంవిధాన్ ఈ బహిరంగ సభ విధానమని ఆయన అన్నారు.కావున గ్రామస్థాయి నేతలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సభకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

## వీఆర్ 4 సహయోగ్ చారిటుబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందె లక్ష్మణ్ రావు,సీతారాం ధూళిపాళలు



**మణికొండ,జులై01(సూర్యరేఖ)** వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు సాగడం జరుగుతుందని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళలు అన్నారు.వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పుప్పాలగూడ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల మొదటి తరగతి 38 మంది విద్యార్థులకు 2 చొప్పున,2వ తరగతి 40 మంది విద్యార్థులకు 3 చొప్పున,3వ తరగతి 48 మంది విద్యార్థులకు 4 చొప్పున,4,5 వ తరగతి 80 మంది విద్యార్థులకు 5 చొప్పున మొత్తంగా 786 నోటు పుస్తకాలు అందజేశారు.వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ జన్మదినం పురస్కరించుకొని సంస్థ సభ్యురాలు ఉమదేవి సీతారాం ఆర్థిక సహకారంతో బుక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సంస్థ సభ్యులు దిలీప్ కక్కడ్,రాజశేఖర్,బొడ్డు శ్రీధర్,సుమ నళిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివెం.నాయక్ తో పాటు సహచర అధ్యాపకులు శ్రీధర్ రెడ్డి,ఖాజా మొయినుద్దీన్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన భవనం నిర్మాణానికి భూమి పూజ



**శివంపేట,జూలై01(సూర్యరేఖ)**శివంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్దకొల్ల లింగం మాదిగ ఆధ్వర్యంలో గద్దె నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదుల్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించి 31 సంవత్సరంలో అడుగుపెట్టబోతున్న సందర్భంగా జులై 7 న మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలను అన్ని కుల సంఘాలను కలుపుకొని ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం అగ్రవర్ణ పేదలను అందర్నీ కలుపుకొని డప్పుల ర్యాలీతో డప్పుల సప్పుడుతో ఈ జెండా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు శెట్టిపల్లి కొమ్ము రేకుల మాదిగ,ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ,ఎర్ర పోచయ్య మాదిగ,మండల సీనియర్ నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్ మాదిగ,బందెల శంకర్ మాదిగ,మండల నాయకులు పెద్దకొల్ల నర్సింలు మాదిగ,రెడ్డిపల్లి రమేష్,చింతకింది బిక్షపతి మాదిగ,చింతకింది పోచయ్య మాదిగ,ఎద్దులాపూర్ సురేష్ మాదిగ,కట్ట మహేష్ మాదిగ,చిన్న గొట్టిముక్కుల లింగం మాదిగ,మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ఆవిష్కరణలు,స్థిరమైన అభివృద్ధికి రాయబారులుగా విద్యార్థులు ఉండాలి

## తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ పిలుపు

### శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో గవర్నర్ ప్రసంగం..








**రాజేంద్రనగర్,జూలై 01(సూర్యరేఖ)** జ్ఞానం ఆవిష్కరణలు,స్థిరమైన అభివృద్ధికి రాయబారులుగా విద్యార్థులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. వాతావరణ మార్పు,పంటకోత తర్వాత నష్టాలు, మార్కెట్ అస్థిరత వంటి అత్యంత ముఖ్యమైన ఉద్యానవన సవాళ్లను ఎదుర్కోవడానికి అనుకూల విధానాలు,మెరుగైన మౌలిక సదుపాయాలు, బలమైన భాగస్వామ్యాలు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో గవర్నర్ ఛాన్సలర్ల ప్రసంగం చేశారు. భారతదేశం మరింత, స్థిరంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నొక్కిచెప్పారని గవర్నర్ అన్నారు. 353 మిలియన్ టన్నులకు పైగా ఉద్యాన ఉత్పత్తితో,భారతదేశం ప్రపంచ నాయకుడిగా నిలుస్తోంది. పండ్లు, కూరగాయలలో చైనా తర్వాత రెండవ స్థానంలో ఉంది. అరటి మామిడి బొప్పాయి ఉత్పత్తిలో మనం ప్రపంచంలోనే ముందున్నాం. ఉల్లిపాయలు,అల్లం బెండకాయల ఉత్పత్తిలో అగ్రస్థానం మనది. అలాగే తెలంగాణ ఉద్యాన శక్తి కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. 12.94 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణంలో ఉన్న ఉద్యానవన పంటలు 61.64 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో, ఈ రంగం రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తిలో 34 శాతం వాటాను కలిగి ఉందని,ఇది కేవలం వ్యవసాయ విస్తీర్ణంలో కేవలం 7శాతం మాత్రమే అన్నారు. తెలంగాణ మిరప ఉత్పత్తిలో రెండవ స్థానంలో, పసుపులో మూడవ స్థానంలో ఉంది. మామిడి పండ్లు భారతదేశం అంతటా విదేశాలకు ఎగు మతి చేయబడుతున్నాయి'అని ఆయన తెలిపారు. ములుగు జిల్లా ఎస్.తడ్వాయి మండలంలో ఉన్న కొండపర్తి అనే గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకున్న రాజ్ భవన్ రైతులకు సహాయం చేయడానికి విశ్వవిద్యాలయం ఆఫ్ క్యాంపస్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని సాంకేతిక సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ గ్రామం కారం, పసుపు,ఇతర సుగంధ ద్రవ్యాల మిశ్రమాలను ఉత్పత్తి చేయగల మసాలా ప్రాసెసింగ్ యంత్రాల సంస్థాపనకు దోహదపడింది అని తెలిపారు. అమెరికాలోని అలబామాలోని ఆబర్న్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.ప్రోగ్రామ్‌లను అభ్యసించడానికి ఉద్యాన వ్యవసాయ విశ్వవిద్యాలయాల విద్యార్థుల కోసం ఓవర్సీస్ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన విశ్వవిద్యాలయాన్ని,ప్రభుత్వాన్ని గవర్నర్ ప్రశంసించారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ పటాన్‌చెరులోని ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ భారతదేశం ఆహార కొరత ఉన్న దేశం నుండి స్వయం సమృద్ధి,ఎగుమతి దేశంగా ఎదిగిందని అన్నారు.'అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం,భారతదేశం 2027 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అమెరికా,చైనా తర్వాత మాత్రమే వెనుకబడి ఉంటుంది' అని అన్నారు.'సమ్మిళిత వృద్ధి,మెరుగైన రైతుల ఆదాయం,వనరుల స్థిరమైన వినియోగం వైపు మన ప్రాధాన్యతలు మారాలి' అని ఆయన పేర్కొన్నారు. 2016-17 నుండి 2022-23 వరకు వ్యవసాయం 5 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేసిందని,ఇప్పుడు భారతదేశ స్థూల విలువ జోడింపుకు దాదాపు 20 శాతం దోహదపడుతుందని ఆర్థిక సర్వే 2024-25 పేర్కొంది. సాంకేతిక ఆవిష్కరణలు,సాగు ఖర్చులు, పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడం నుండి దిగుబడిని మెరుగుపరచడం విలువ జోడింపును ప్రారంభించడం వరకు కొత్త పరిష్కారాలను అందిస్తున్నాయి' అని ఆయన చెప్పారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి స్వాగత ప్రసంగం చేసి విశ్వవిద్యాలయం పురోగతి నివేదికను సమర్పించారు.

**-విద్యార్థులకు బంగారు పతకాలు..**



బీఎస్సీ (ఆనర్స్) హార్టికల్చర్ లో గుడిసె చైతన్య 4 బంగారు పతకాలు సాధించారు. అవి స్కల్లు బంగారు పతకం,డాక్టర్ శ్రీహరిబాబు (రిటైర్డ్ ప్రొఫెసర్ హార్ట్)బంగారు పతకం,విశ్వశాంతి బంగారు పతకం, డాక్టర్ నగేష్ మన్రి,1983 ఏపీఏయు పూర్వ విద్యార్థి బంగారు పతకం. అలాగే కొర్ర రోషిణికి ప్లాంట్ ఫిజియాలజీ బయోకెమిస్ట్రీ మరియు మైక్రోబయాలజీ కోర్సులలో ఓజిపిఏ టాపర్‌గా నిలిచినందుకుగాను డాక్టర్ కొమ్మ చంద్రశేఖర్ రెడ్డి స్మారక బంగారు పతకం లభించింది. కోతకాపు మౌనికారెడ్డికి ఉద్యాన కోర్సులలో ఓజిపిఏ టాపర్‌గా గజ్జల లక్ష్మి శ్రీబాలిరెడ్డి బంగారు పతకం లభించింది. బీఎస్సీ (ఆనర్స్) ఫారెస్ట్రీలో తొగితా రేణుక,సుదర్శి రమ్య బంగారు పతకాలు సాధించారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ (ఎం.ఎస్.సి. హార్టికల్చర్) లో అచ్చుత మోనిక శ్రీనాగిని రెండు బంగారు పతకాలు మరియు సింధుజాకె (కూరగాయల శాస్త్రంలో టాపర్‌గా శ్రీమతి శ్రీబోగ చంద్రయ్య గంగు బాయి స్మారక బంగారు పతకం), రంజిత్‌కుమార్ (ప్లాంటేషన్ సుగంధ ద్రవ్యాలు,ఔషధ మరియు సుగంధ పంటలలో టాపర్‌గా శ్రీమతి కేసర్ అన్నంవర్ స్మారక బంగారు పతకం) బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఫ్రూట్ సైన్స్‌లో టాపర్‌గా దిశ ఎస్.కె.నోవా ఐకాన్ బంగారు పతకం గవర్నర్ చేతుల మీదుగా అందుకుంది. ఓజిపిఏ హార్టికల్చర్‌లో శ్రీమతి గజ్జల లక్ష్మి బలిరెడ్డి బంగారు పతకం కొత్తకాపు మౌనికరెడ్డి పథకం అందుకున్నది. ఈ స్నాతకోత్సవంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దా జనయ్య,వెటర్నరీ విశ్వవిద్యాలయం విసి డాక్టర్ జ్ఞాన ప్రకాష్,ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కె. మాథుర్,వర్సిటీ అధికారులు డాక్టర్ ఎ.భగవాన్ డాక్టర్ జె.చీనా,సురేష్ సీనివాసన్ ప్రశాంత్ అకడమిక్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్లు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 4న నగరానికి ఖర్గె రాక-భారీ ఏర్పాట్లపై గాంధీభవన్‌లో సమావేశం

**సన్నాహక సమావేశానికి హాజరైన పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,జూలై 01(సూర్యరేఖ)** ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె ఈ నెల 4న నగరానికి రానున్నారు. జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వార్డు,గ్రామ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. నగరంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభకు ఖర్గె ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా మంగళవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసేందుకు నాయకులకు మహేష్‌కుమార్‌గౌడ్ దిశానిర్దేశం చేశారు. గ్రామ వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని కోరారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

**ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటాం**

**జిల్లా అధ్యక్షులు గీట్ల సుమిత్**



**మంచిర్యాల,జులై01(సూర్య రేఖ)** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలపై,ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయి బిల్లుల మంజూరు,ఆరోగ్య కార్డులను పూర్తి స్థాయిలో మంజూరు చేయాలని నాల్గవ తరగతి ఉద్యోగులకు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం జీఓ జారీ చేయాలని,తెలంగాణ ప్రభుత్వాన్ని కోరాలని సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ మాట్లాడుతూ. జిల్లాలోని మండల స్థాయి అధికారులు కొందరు నాల్గవ తరగతి ఉద్యోగులపై అనుచిత పదాలు వాడుతూ,దురుసుగా ప్రవర్తిస్తున్నారని క్రింది స్థాయి ఉద్యోగులపై ఇలా ప్రవర్తించడం సరైనది కాదని,అలాంటి సందర్భాలు ఎదురైతే జిల్లా సంఘానికి తెలియజేస్తే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే వరకు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎల్లపుడు ముందుగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరుపతి,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీలత,కోశాధికారి సుజాత,సునీత,శేఖర్,ముంతాజ్ అలీ ఖన్ శ్రీనివాస్ వెంకటేష్,సతీష్,శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**ప్రభుత్వ డాక్టర్ రమేష్ కు ఘన సన్మానం**



**మందమర్రి,జూలై01(సూర్య రేఖ)** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిహెచ్సిలో మంగళవారం ఏర్పాటు చేసిన వేడుకలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా మండల ప్రజలకు సేవలందిస్తున్న పట్టణ మెడికల్ అధికారి డాక్టర్ రాపాక రమేష్ కు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ..అవిశ్రాంత కృషి,త్యాగం,అంకితభావంతో ప్రజలకు ఆరోగ్య సంరక్షణ అందించడమే ప్రధమ కర్తవ్యంగా భావిస్తున్న డాక్టర్ల సేవలు అమూల్యమని,సమాజంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూలై01(సూర్యరేఖ) :**మేడ్చల్ కొంపల్లి చుట్టు పక్కల ప్రాంతాలలో పనిచేసే కార్మికులకు విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మేడ్చల్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తమ సిబ్బంది రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనాలపై అనుమానస్పదంగా తిరుగుతున్న బాలానగర్ కు చెందిన జనం మహేష్ బాబు మచ్చబొల్లారానికి చెందిన బద్నాపురం నరేందర్,కూకట్ పల్లికి చెందిన కిస్ట్ పి.ఫిలిప్స్ యాప్రాల్ కు చెందిన పి.షాజీ జార్జిల వద్ద తనిఖీ చేసి వారి వద్ద నుంచి 255 గ్రాముల హాష్ ఆయిల్,475 గ్రాముల గంజాయి నాలుగు మొబైల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ,కుంభగళ్ల ధనరాజ్‌ల జన్మదిన వేడుకలు





పాల్గొన్న పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై01(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,లు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం వారి పుట్టిన రోజును పురస్కరించుకొని వేడుకలను నార్సింగి రోడ్డు గీతాంజలి వేదిక స్కూలు దగ్గరలో గల ధరణి ప్లాటినం బిల్డింగ్ రెండవ అంతస్తులో నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కార్తీక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీతారాం ధూళిపాళ కుంభగళ్ల ధనరాజ్,లు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.అందరినీ కలుపుకొని పోతూ నిరంతరం ప్రజల కోసం పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మున్సిపాలిటీ పార్టీ పదాధికారులు,సీనియర్ నాయకులు,యువ నేతలు,మహిళా నాయకురాళ్ళు,భారత రాష్ట్ర స్టూడెంట్ విభాగం కార్యకర్తలు,పార్టీ అభిమానులు తెలిపారు.

# ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి





**హైదరాబాద్,జులై 01(సూర్యరేఖ)** ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. నూతనంగా పిసిసి నియమించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన ఎంఎ ఫహీం రాష్ట్ర ఫుడ్ కార్పొ రేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమా వేశం నిర్వహించారు.జులై 4వ తేదీన ఎల్ బి స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశానికి విచ్చేయుచున్న జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయవలసిందిగా ఈ సమావేశం సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్ననారు.

# అద్భుత ప్రతిభతో ప్రజా సేవలో రక్షక భటులు





పోగొట్టుకున్న ఫోన్లను అప్పగించిన పోలీసులు

**మందమర్రి,జూలై 01(సూర్యరేఖ)** పోలీస్ సర్కిల్ పరిధిలో వివిధ కారణాలతో పోగొట్టుకున్న,చోరికి గురైన ఫోన్లను మందమర్రి పట్టణ పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా చేధించి,రికవరీ చేసి బాధితులకు అందచేశారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,లు బాధితులకు మొబైల్ ఫోన్లను అందచేశారు.ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ .ప్రస్తుత డిజిటల్ యుగంలో సెల్ ఫోన్ జీవితంలో ఒక భాగం అయిందని మాట్లాడడానికి సమాచారం తెలుసుకోవడానికి నగదు చెల్లింపులకు చదువు, పాటలు సినిమాలు ఏదైనా దరఖాస్తు చెయ్యాలన్నా, కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇలా అరచేతిలో ప్రపంచాన్ని మన కండ్ల ముందుంచే సెల్ ఫోన్ చోరికి గురైతే వెంటనే సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలు పడే ఆవేదనను మేము అర్థంచేసుకొని అత్యాధునిక టెక్నాలజీ సహాయంతో వారికి సత్వర సేవలు అందిస్తున్నామని తెలిపారు.పట్టణ పోలీసులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అద్భుతమైన ఫలితాలను సాధించారని కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)పోర్టల్‌ను సమర్థ వంతంగా వినియోగించి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు పోగొట్టుకున్న,చోరీకి గురైన 197 మొబైల్ ఫోన్లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఇటీవల రికవరీ చేసిన రూ.1.2 లక్షల విలువైన 07 మొబైల్ ఫోన్లను బాధితులకు అందచేశారు. ప్రజల ఆస్తులను కాపాడటంలో ప్రతి నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ నిరంతరం ముందుంటుందని,ప్రజల ఆస్తుల పరిరక్షణే తమ కర్తవ్యమని అన్నారు.కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిఈఐఆర్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు సిఈఐఆర్ పోర్టల్‌లో 280 ఫిర్యాదులు నమోదు కాగా,ప్రత్యేక బృందాల కృషితో 197 ఫోన్లను రికవరీ చేసి,వాటి యజమానులకు అప్పగించామని,మిగిలిన ఫోన్లను త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా,ఆందోళన చెందకుండా తక్షణమే వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ ఫోన్‌ను బ్లాక్ చేయాలని,అదే విధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోన్లు అమ్మినట్లయితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని అటువంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందచేయాలని కోరారు. మొబైల్ ఫోన్ల రికవరీలో కీలకపాత్ర పోషించిన టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మొబైల్ బాధితులు పాల్గొన్నారు.

## డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ కు సన్మానం..




**నిజాంపేట,జులై1(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్ డే సందర్భంగా శ్రీసాయి నర్సింగ్ హెూమ్ డాక్టర్ శ్రీనివాస్,ను పలువురు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైద్య వృత్తిని నమ్ముకొని వైద్య విలువలను కాపాడుతూ ఎల్లవేళలా సేవలందిస్తున్న నా తోటి వైద్యులకు వైద్య సిబ్బందికి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం భగవంతుడు ఇచ్చిన వరంలా భావిస్తున్నామన్నారు.

## సీడీఈడబ్ల్యూ సెంటర్ అవగాహన కార్యక్రమం..






**రాజేంద్రనగర్,జులై01(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సీడీఈడబ్ల్యూ సెంటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.రాజేంద్రనగర్ ఎస్సైలు భాను ప్రకాష్,రాజ్ కుమార్,షీటీం రాజేంద్రనగర్ డివిజన్ ఇన్‌ఛార్జ్ ప్రకాష్ రావుల సమక్షంలో జీహెచ్ ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డీపీఓ స్వాతి నల్గొండ జిల్లా జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్వయం సహాయక బృందం కమ్యూనిటీ,ఆర్పీలతో దాదాపు 150 మంది పురుషులు,మహిళలు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. సమావేశం తర్వాత వారిలో చాలామంది మమ్మల్ని సంప్రదించి వారి స్వంత కమ్యూనిటీలో పంపిణీ చేయడానికి కొన్ని కరపత్రాలను తీసుకున్నారు.వారు మా కార్యక్రమానికి సంబంధించి చాలా సానుకూల స్పందన ఇచ్చారు.సీడీఈడబ్ల్యూ సెంటర్ అందించే వివిధ సేవల గురించి తాము వారికి వివరించామని,కౌన్సెలింగ్ విధానాన్ని వివరంగా వివరించామన్నారు.సీడీఈడబ్ల్యూ సేవలను సులభంగా ఎలా పొందాలో కూడా తాము సమాచారాన్ని పంచుకున్నామన్నారు.ఇంకా గృహహింసను ఎదుర్కొంటున్న వారి పరిసరాల్లోని ఇతర మహిళలు సహాయం,మద్దతు కోసం సీడీఈడబ్ల్యూ సెంటర్‌ను సంప్రదించడానికి ఎలా మార్గనిర్దేశం చేయాలో తాము వారికి సలహా ఇచ్చామన్నారు.గొప్ప సమన్వయం సహకారానికి కమ్యూనిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తమకు మద్దతు ఇచ్చినందుకు,అవకాశం ఇచ్చినందుకు సీడీఈడబ్ల్యూ మేనేజ్‌మెంట్ పీఎంయూకి కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు రోజుల ర్యాలీకి బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి తెరపడింది. బ్యాంకింగ్‌తో పాటు ఇతర షేర్లలో ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించడంతో ప్రామాణిక సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఒక దశలో 576.77 పాయింట్లు పతనమై 83,482.13 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 120.75 పాయిం ట్లు కోల్పోయి 25,517.05 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 నష్టాలు చవిచూడగా.. యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంక్ షేర్లు 2 శాతానికి పైగా క్షీణించాయి. బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం 0.81 శాతం వరకు పెరిగాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ, బ్యాంకింగ్ అర శాతానికి పైగా నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్ సూచీలు మాత్రం ఒక శాతానికి పైగా పెరిగాయి. తెలంగాణకు చెందిన ఫార్మా కంపెనీ సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు పాశమైలారంలో ఉన్న ప్లాంటులో భారీ పేలుడు సంభవించడంతో కనీసం 12 మంది సిబ్బంది మరణించడంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. అంతేకాదు, పలు పరికరాలు, మౌలిక వసతులు కూడా ధ్వంసమవడంతో ప్లాంట్‌ను 90 రోజుల పాటు మూసివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సిగాచీ షేరు ఒక దశలో 14.82 శాతం వరకు పతనమైంది. చివరికి 11.58 శాతం నష్టంతో రూ.48.79 వద్ద ముగిసింది.

## భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర

గుడ్‌న్యూస్.. జూలై నెల శుభవార్తతో ప్రారంభమైంది. ఈ ఉదయం చమురు మార్కెటింగ్ కంపెనీలు న్రా+ సిలిండర్ల ధరలను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం కలిగించాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. ఈ నెల సిలిండర్ రేటును తగ్గించాలని నిర్ణయించారు. దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 19కేజీల సిలిండర్ ధరను రూ.58.50 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ రేటు రూ.1,665కు చేరింది. తగ్గించిన ధరలు ఇవాళ్టి(జులై1) నుంచి అమల్లోకి వచ్చాయి. అటు గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇకపోతే, మారిన గ్యాస్ ధరలు స్థానిక పన్నుల ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రేటు ఉంటుంది.

# ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి






డాక్టర్ హిదయతుల్లా ఖాన్,డాక్టర్ సోహెబాషుకూర్, లు

**రాజేంద్రనగర్,జులై01(సూర్యరేఖ)** ఉచిత హెల్త్ శిభిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని డాక్టర్ హిదయతుల్లా ఖాన్,డాక్టర్ సోహెబాషుకూర్,లు అన్నారు. అత్తాపూర్‌లోని మినా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జూలై 01నుంచి 31వ తేదీ వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ హిదయతుల్లా ఖాన్,డాక్టర్ సోహెబా షుకూర్,లు పర్యవేక్షిస్తున్నారు.ఈ శిభిరం అన్ని ప్రధాన విభాగాలలో నిపుణుల సంప్రదింపులు,వైద్య సేవలను అందిస్తుంది.ఈ నెల రోజుల పాటు జరిగే చొరవలో డాక్టర్ మొహమ్మద్ జావాద్ నేతృత్వంలోని జనరల్ మెడిసిన్‌లో ప్రత్యేక సంరక్షణలో ఉండనుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇది డయాబెటిస్,హైపర్‌టెన్షన్ థైరాయిడ్ రుగ్మతలు ఉబ్బసం ఆర్థరైటిస్ ఇన్‌ఫెక్షన్లు,క్రిటికల్ కేర్‌లకు చికిత్స అందిస్తుంది.డాక్టర్ మొహమ్మద్ నకీ జైన్ ఆధ్వర్యంలోని జనరల్ సర్జరీ లాపరోస్కోపిక్ సర్జరీలు,హెర్నియా పిత్తాశయం థైరాయిడ్ రొమ్ము పైల్స్ ఫిస్టులా ఫిషర్ సున్తీ బారియాట్రిక్ విధానాలను కవర్ చేస్తుందన్నారు. గర్భధారణ సంరక్షణ,పీసీఓఎస్ వంధ్యత్వం మహిళల ఆరోగ్యాన్ని పరిష్కరిస్తూ ఓబీజీ సేవలు 24/7 అందుబాటులో ఉంటాయన్నారు. డాక్టర్ రోయిష్ ఉద్దీన్ నేతృత్వంలోని ఆర్థోపెడిక్స్ ఫ్రాక్చర్ మేనేజ్‌మెంట్ ఆర్థ్రోస్కోపీ జాయింట్ రీప్లేస్‌మెంట్స్ కాంప్లెక్స్ ఆర్థోపెడిక్ ఇన్ఫెక్షన్‌లను అందిస్తుందన్నారు. యూరాలజీలో డాక్టర్ వివి రెడ్డి సిస్టోస్కోపీ యూఆర్ఎస్ఎల్ టీయూఆర్పీ పీసీఎన్ఎల్ వంటి విధానాలను రాళ్లు,కణితులు ఇన్‌ఫెక్షన్లు వంధ్యత్వం ప్రోస్టేట్ సమస్యలకు చికిత్సను అందిస్తారన్నారు.డాక్టర్ మజీద్ అలీ అఫ్రోజ్‌తో కలిసి పీడియాట్రిక్స్ అండ్ ఎన్ఐసీయూ,నవజాత శిశువుల సంరక్షణ రోగనిరోధకత పెరుగుదల ట్రాకింగ్ అంటు వ్యాధి చికిత్స పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్‌ను అందిస్తుందన్నారు.డాక్టర్ అజ్మత్ నేతృత్వంలోని ఈఎన్టీ,చెవి శస్త్రచికిత్స లు,సైనస్ విధానాలు సెప్టోప్లాస్టీ టాన్సిలెక్టమీ థైరాయిడ్ శస్త్రచికిత్సలను కలిగి ఉంటుందన్నా రు.డాక్టర్ హిదాయతుల్లా ఖాన్ నేతృత్వంలోని ఆప్తాల్మాలజీ కంటి పరీక్షలు కంటి శుక్లం స్క్రీనింగ్,కళ్ళజోడుపై 25% తగ్గింపును అందిస్తుందని డాక్టర్ మొహమ్మద్ ఒమర్ ఫరూక్ నేతృత్వంలోని డెర్మటాలజీ మొటిమలు పిగ్మెంటేషన్ సోరియాసిస్ విటిలిగో పీఆర్పీ బోటాక్స్ ఫిల్లర్లు,కాస్మెటిక్ డెర్మటాలజీ విధానాలను అందిస్తుందన్నారు. నెఫ్రాలజీ,డాక్టర్ సయ్యద్ మొహమ్మద్ ద్వారా అజార్ హసన్ డయాలసిస్ మార్పిడి సంరక్షణ మూత్రపిండ బయాప్సీలు కాథెటర్ ఇన్సర్షన్‌లను అందిస్తుందన్నారు.డాక్టర్ మహమ్మద్ నవాజ్ నేతృత్వంలోని దంతవైద్యంలో శుభ్రపరచడం తెల్లబడటం ఫిల్లింగ్‌లు,రూట్ కెనాల్‌లు బ్రేస్‌లు,దంతాలు ఇంప్లాంట్లు పీడియాట్రిక్ దంత సంరక్షణ ఉన్నాయన్నారు.ఈ శిబిరం ఫార్మసీపై 10 శాతం,ల్యాబ్ పరిశోధనలు శస్త్రచికిత్సలపై 20 శాతం,కళ్ళద్దాలపై 25 శాతం తగ్గింపును కూడా అందిస్తుందన్నారు.ఈ చొరవ రోగులు అన్ని ప్రత్యేకతలలో అధిక-నాణ్యత,సరసమైన సంరక్షణను పొందేలా చేస్తుంది-అన్నీ ఒకే పైకప్పు క్రింద,ఈ జూలైలో మీ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ అవకాశాన్ని కోల్పోవద్దన్నారు. అపాయింట్‌మెంట్‌లు,మరిన్ని వివరాల కోసం దయచేసి 040-35262700, 040-35262701, 7396084445, 7396084446 నంబర్లలో సంప్రదించాలన్నారు.అత్తాపూర్‌లోని పిల్లర్ నంబర్ 254 లోని మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించాలన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...





**రామాయంపేట,జూలై01(సూర్య రేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలతో పాటు అభివృద్ధి పతంలో కొనసాగిస్తుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.రామాయంపేట పట్టణంలో గత రెండు రోజులుగా అనేక శంకుస్థాపనలు నిర్వహిస్తూ వార్డుల వారీగా సిసి రోడ్లు,మెయిన్ రోడ్డు నిర్మాణానికి పెద్ద ఎత్తున శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా మంగళవారం రామాయంపేట పట్టణంలో సుమారు 12 చోట్ల రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన కార్యక్రమంలో ముందు రామాయంపేట పట్టణంలోని చిత్తారమ్మ దేవాలయంలో రూ.8 లక్షల ఖర్చుతో భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.ఆలయ పూజారులు నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో వేద విద్యార్థులు,వేద పండితుల ద్వారా వేదగోషతో స్వాగతం పలికి దేవాలయంలోకి ఆహ్వానించారు.అనంతరం చిత్తారమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు పట్టణంలో సిసి రోడ్లు మెయిన్ రోడ్ల నిర్మాణం బ్రహ్మాండంగా కొనసాగుతుందన్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న అందరు నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.నేడు రామాయంపేటలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపనలు నిర్వహించారు. రామాయంపేట పట్టణంలో మంగళవారం రూ.7.5 కోట్ల రూపాయలతో రామాయంపేట బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.100 లక్షలతో శంకుస్థాపన చేశారు.అలాగే ఉప్పరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8 లక్షలు,5వ వార్డులో హెచ్పి పెట్రోల్ పంప్ ప్రక్కన మురికి కాలువలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు,5వ వార్డు రెడ్డి కాలనీలో మురికి కాలువలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.100 లక్షలు,అదే విధంగా 5 వ వార్డు రెడ్డి కాలనీలో పంచముఖి హనుమాన్ ఆలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు,పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8 లక్షలు మల్లన్న ఆలయం వద్ద యాదవ సంఘం కమ్యూనిటీ హల్ నిర్మాణానికి రూ.10 లక్షలు,5వ వార్డులో మంజీర స్కూల్ వద్ద మురికి కాలువలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.100 లక్షలు,రజక సంఘం వద్ద సిద్దిపేట రోడ్డు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8 లక్షలు,1వ వార్డులో మురికి కాలువలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలు,ఇందిరమ్మ విగ్రహం నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు మురికి కాలువలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.100 లక్షలు,1వ వార్డులో స్కూల్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపనకు రూ.8 లక్షలు, ఎస్సీకాలనీ 1వ వార్డులో పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి,మాల వాడ రూ.8 లక్షలు,మార్కండేయ మందిరం పద్మశాలి సంఘం వద్ద షెడ్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు మున్నూరు కాపు సంఘం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన రూ.8 లక్షలు కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు,యేసు గారి రమేష్ రెడ్డి,అల్లాడి వెంకటేష్,గజవాడ నాగరాజు దేమే యాదగిరి,చింతల యాదగిరి చిలుక గంగాధర్,సుందర్ సింగ్,బోర్ర అనిల్ కుమార్ విప్లవ కుమార్,యుగంధర్ రావు మహేందర్ రెడ్డి, దోమకొండ యాదగిరి,పోచమ్మల అశ్విని శ్రీనివాస్ పోచమ్మల గణేష్,కమ్మరి రమేష్‌చారి ,చింతల స్వామి,బైరం కుమార్,బైరం శంకర్,చిత్తారమ్మ కమిటీ సభ్యులు మర్కు దత్తు సగర దేశాయిపేట నాగభూషణం సగర దోమ కొండ సిద్ధ రాములు వినయ్ సగర,అజేష్ సగర, మర్కు భూపాల్ మద్దెల సత్యనారాయణ,బల్ల యాదగిరి,మద్దెల రమేష్,దాసరి సంఘం నాయకులు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత ఫీజులతోనే ఇంజనీరింగ్ అడ్మిషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ విద్యకు పాత ఫీజులనే ఖరారు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో పాత ఫీజులే ఈ ఏడాదికి అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2025-28 ఫీజుల ఖరారు చేసేందుకు త్వరలోనే అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు పాత ఫీజులనే కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్లకోసారి సాధారణంగా ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులను పెంచడం రివాజుగా వస్తుంది. ఈ ఏడాది ఫీజుల పెంపుపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు కూడా. అయితే హేతుబద్ధంగా ఫీజుల పెంపును సిఫార్సు చేయడం కోసం రేవంత్ సర్కార్ ఓ కమిటీని నియమించనుంది. ఆ కమిటీ తుది నివేదిక ఇచ్చేంతవరకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఫీజులనే ఈ విద్యా సంవత్సరానికి కూడా కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, బీ ఆర్క్, ఎంఆర్క్‌లతో పాటు బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మా డి, ఫార్మా డి(పీబీ), ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీఏ ఇంటిగ్రేటెడ్, బీ వొకేషనల్ తదితర కోర్సులన్నింటికీ పాత ఫీజులే కొనసాగుతాయని పేర్కొంటూ విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.తాజా ఉత్తర్వుల మేరకు 2022 ? 25 నాటి ఫీజులనే ఈ ఏడాది అమలు అవుతాయని తెలిపింది. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఫీజులను పరిశీలించి నివేదిక సమర్పించిన తర్వాత ఫీజులపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపింది.

## వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

**-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు**

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల :** వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి.,పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్, అర్చన,శిల్ప, ప్రదీప్,స్రవంతి, సింధూజ, లను,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను పట్టు శాలువాలతో,విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు.మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్. హబ్ గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో

## ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాల తో ఊరేగించి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించా రు. అమ్మవారి సన్నిధిలో ప్రతి రోజు భక్తులు తరలివచ్చి తమ కోర్కెలు తీర్చాలని మొక్కలు చెల్లించుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకుంటున్నారు.పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ చూపాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ,అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్, కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్**

**జగిత్యాల:** కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన అర్హులైన వారందరికీ నమోదు కొరకు దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ బ్యాంకు శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత భీమా పథకాలపై అవగాహన కల్పించి నమోదు చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకులు ప్రణాళికను అనుసరించి కార్యక్రమాలు నిర్వహించాలని నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ మధు సూదన్, టిజీబి అల్లీపూర్ శాఖ అధికారులు సురేష్, శ్రీధర్,సిఫెల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్ కుమార్, మహేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## దేశానికి పోటెత్తిన డాలర్లు



**ముంబై :** దేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కష్టార్జితాన్ని దేశానికి పంపడంలో సరికొత్త రికార్డు సృష్టించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అందిన విదేశీ చెల్లింపులు (రెమిటెన్స్‌లు) ఏకంగా 135.46 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విదేశాల నుంచి సొమ్మును స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు రూపొందించిన నివేదిక ప్రకారం, 2024 క్యాలెండర్ ఇయర్‌లో భారత్‌కు 129.4 బిలియన్ డాలర్ల చెల్లింపులు అందాయి. ఈ జాబితాలో 68 బిలియన్ డాలర్లతో మెక్సికో రెండో స్థానంలో, 48 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ఫిలిప్పీన్స్ (40 బిలియన్ డాలర్లు), పాకిస్థాన్ (33 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. 2023లో కేవలం 1.2 శాతంగా ఉన్న రెమిటెన్స్‌ల వృద్ధి రేటు 2024లో ఏకంగా 5.8 శాతానికి పెరగడం గమనార్హం.

ఈ భారీ పెరుగుదలకు అనేక అంశాలు దోహదం చేశాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత అమెరికా సహా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) దేశాల్లో ఉద్యోగ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం ప్రధాన కారణంగా నిలిచింది. ముఖ్యంగా అమెరికాలో విదేశీ ఉద్యోగుల నియామకాలు కరోనాకు ముందున్న స్థాయి కంటే 11 శాతం పెరిగాయి. దీనికి తోడు విదేశాలకు వలస వెళ్లే భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 1990లో 66 లక్షలుగా ఉన్న ప్రవాస భారతీయుల సంఖ్య, 2024 నాటికి 1.85 కోట్లకు చేరింది. వీరిలో దాదాపు సగం మంది గల్ఫ్ దేశాల్లోనే పనిచేస్తున్నారు.ఈ విదేశీ చెల్లింపులను ఆర్‌బీఐ ప్రైవేట్ బదిలీలుగా వర్గీకరించింది. 2024-25 జనవరి-మార్చి త్రైమాసికంలోనే భారత్‌కు 33.9 బిలియన్ డాలర్లు అందాయి. ఈ రెమిటెన్స్‌లు, సాఫ్ట్‌వేర్ సేవలు (100 బిలియన్ డాలర్లకు పైగా), వ్యాపార సేవల (100 బిలియన్ డాలర్లకు పైగా) ద్వారా వస్తున్న ఆదాయంతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలుస్తున్నాయి. దేశ మొత్తం కరెంట్ అకౌంట్ రాబడుల్లో 40 శాతానికి పైగా ఈ మూడు రంగాల నుంచే వస్తుండటంతో కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) అదుపులో ఉండటానికి ఇవి ఎంతగానో సహాయపడుతున్నాయి.ఇదే సమయంలో అమెరికాలో పనిచేస్తున్న భారతీయ నిపుణులకు, ఎన్నారైలకు ఒక శుభవార్త అందింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' సవరించిన ముసాయిదాలో రెమిటెన్స్‌లపై పన్ను రేటును తొలుత ప్రతిపాదించిన 5 శాతం నుంచి 1 శాతానికి తగ్గించారు. ఇది అమల్లోకి వస్తే అమెరికా నుంచి భారత్‌కు డబ్బు పంపే వారికి మరింత ఊరట లభించనుంది.



# అందుకే చాలా ఆఫర్స్ వదులుకున్నాను

'తమ్ముడు'లో తాను పవన్ కల్యాణ్ అభిమానినని.. తన పాత్రకు మహిళా ప్రేక్షకులంతా ఫిదా అవుతారంటున్నారు నటి సప్తమి గౌడ నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ఆమె ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇందులో తాను రత్న అనే పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 'తమ్ముడు' గురించి సప్తమి చెప్పిన విశేషాలు తన మాటల్లోనే.. 'కాంతార' సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి "తమ్ముడు" కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. అది ఓకే అయ్యాక.. డైలాగ్ వెర్షన్ చెప్పారు. హార్స్ రైడింగ్ నేర్చుకోమ న్నారు. అరకులో షూటింగ్ చేశారు. నితిన్ భుజానికి గాయం కావడంతో షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఈ సినిమాలో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. కొండలు, గుట్టల్లో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది. అంబరగొడుగు అనే ఊర్లో ఉండే రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్‌కు ఒక భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 'కాంతార' లుక్‌లా ఉన్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. "తమ్ముడు" సీరియస్ సబ్జెక్ట్.. ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. వీళ్లిద్దరూ ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రత్న రేడియో జాకీ కాదు. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోగా పవన్ కల్యాణ్ నటించిన 'తమ్ముడు' కచ్చితంగా చూస్తాను. "తమ్ముడు" సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు.. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్లు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే. "తమ్ముడు"లో నాతో పాటు లయ, దిత్య, వర్ష, స్వసిక.. అందరివీ కీలకమైన పాత్రలే. డిఫరెంట్‌గా, పవర్ ఫుల్‌గా ఉంటాయి. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. నేను, వర్ష ఫైట్ సీక్వెన్స్‌లోనూ నటించాం. సినిమాల్లో హీరోతో డ్యాన్స్ వేసే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్‌ను చూస్తారు. మహిళా పాత్రలను ఇంత బలంగా తెరకెక్కించినందుకు మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. ఈ మూవీలో నితిన్‌తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం ఎంతో ఆనందంగా ఉంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ కోసం టీమ్ ఎంతో శ్రమించింది. ఈ సినిమాను థియేటర్‌లో చూస్తేనే బాగా ఎంజాయ్ చేయగలరు. నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టం. "తమ్ముడు" ఆ తరహా సినిమానే. 'పుష్ప'లో రష్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. 'కాంతార' సక్సెస్ తర్వాత నాకు అదే తరహా పాత్రలు వచ్చాయి. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా. భాషతో సంబంధం లేకుండా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా.

# తమ్ముడు మీదే వీళ్లందరి ఆశలు




ఇంకో మూడు రోజుల్లో విడుదల కాబోతున్న తమ్ముడు మీద నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వేణు శ్రీరామ్ సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారనే విషయం నిన్న ఈవెంట్ లో అర్థమైపోయింది. ముందు రోజే ప్రీమియర్లు వేయడం రిస్కని తెలిసినా దానికి సిద్ధపడటం చూస్తే నమ్మకం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా సక్సెస్ మీద ఒకరిద్దరు కాదు ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ముందుగా చెప్పుకోవాల్సింది నితిన్ గురించే. గత కొన్నేళ్లుగా వరస ఫ్లాపులతో బాగా లోగా ఉన్న తనకు అర్జెంట్ గా బ్లాక్ బస్టర్ పడాలి. ఖైదీ తరహాలో కనిపిస్తున్న తమ్ముడు కంటెంట్ కనక మాస్ కి కనెక్ట్ అయితే బాక్సాఫీస్ వసూళ్లు క్యూ కట్టేస్తాయి. కాంతార ఫేమ్ సప్తమి గౌడ తమ్ముడుతోనే టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇది సక్సెస్ అయితే మరిన్ని అవకాశాలు తలుపు తడతాయి. చాలా గ్యాప్ తీసుకున్న సీనియర్ హీరోయిన్ లయ ఇందులో అక్కగా చాలా ప్రాధాన్యం ఉన్న పాత్ర చేశారు. లేడీ క్యారెక్టర్ ఆర్టిస్టులకు మంచి డిమాండ్ ఉన్న టైంలో ఈవిడకు బ్రేక్ దొరికితే హైదరాబాద్ లోనే సెటిల్ కావచ్చు. టాలెంట్ ఉన్నా పెద్ద ఛాన్సులు దూరంగా ఉన్న వర్ష బొల్లమకు సైతం తమ్ముడు విజయం కీలకం. విరూపాక్ష తర్వాత మళ్ళీ ఆ స్థాయి మేజిక్ చూపించలేకపోయిన సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ తమ్ముడుతో హిట్టు కొడితే స్టార్ హీరోల పిలుపులు అందుకోవచ్చు. పవన్ కళ్యాణ్ లాంటి పెద్ద స్టార్ తో వకీల్ సాబ్ చేశాక వేణు శ్రీరామ్ కు టయర్ 1 హీరోల నుంచి పిలుపు రాలేదు. అందుకే తమ్మడు మీద కసితో పని చేశారు. సెంటిమెంట్, ఎమోషన్ కి యాక్షన్ జోడించి పెద్ద ప్రయోగమే చేశారు. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ స్ట్రీక్ ని తమ్ముడు కొనసాగిస్తుందని దిల్ రాజు భరోసాగా చెబుతున్నారు. మరి ఇందరి ఆశలు మోస్తున్న తమ్ముడుకి శకునాలు బాగున్నాయి. కుబేర ఫైనల్ రన్ వైపు వెళ్తోంది. కన్నప్ప వండర్స్ చేయడం కష్టమే. సో ఈ గ్యాప్ ని వాడుకోవడానికి నితిన్ కిదే గోల్డెన్ ఛాన్స్. పాజిటివ్ టాక్ రావడం ఆలస్యం కనీసం రెండు వారాల పాటు సాలిడ్ కలెక్షన్ల రాబట్టొచ్చు.



# దకాయిట్ నుంచి శృతి హాసన్ అవుట్.. అదేం లేదన్న అడివి శేష్!

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తోన్న తాజా డగాయిట్. క్షణం, గూఢచారితో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేసిన షానీల్ డియో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అడివి శేష్ సరసన హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఇద్దరు మాజీ ప్రేమికుల కథగా డకాయిట్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఫైర్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అయితే మొదట ఈ సినిమాలో హీరోయిన్‌గా శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా ఆమె ఈ మూవీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే ఆమె తప్పుకోవడానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌ను ఎంచుకున్నారు. తాజాగా శృతి హాసన్ మూవీ తప్పుకోవడంపై అడివి శేష్ స్పందించారు. శృతిహాసన్‌తో తనకు విభేదాలు తలెత్తాయని వచ్చిన రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చారు. డకాయిట్ నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై ఎలాంటి వివాదం లేదని అడివి శేష్ అన్నారు. మా ఇద్దరి మధ్య విభేదాల వల్లే తాను తప్పుకుందని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. ఇక్కడ ప్రధానంగా వర్కింగ్ స్టైల్ కుదరక పోవడం వల్లే తాను తప్పుకుందని తెలిపారు. అంతేకాకుండా శృతిహాసన్ కూలీ మూవీతో బిజీగా ఉన్నారని శేష్ తెలిపారు. అడివి శేష్ మాట్లాడుతూ..'కూలీతో ఆమె బిజీగా ఉన్నారు. సినిమా చేయడానికి నాకు చాలా టైమ్ పడుతుంది. ఆ ప్రాసెస్‌లో నాకు సింక్ అవ్వాలి. అంతే తప్ప ఇందులో ఎలాంటి వివాదం లేదు. మృణాల్ స్క్రిప్ట్ వినగానే ఓకే చెప్పారు. పది గంటలకు కథ చెప్పగానే.. మధ్యాహ్నం ఒంటిగంటకే ఓకే చేసింది. ప్రస్తుతం ఈ సినిమా అరవై శాతం పూర్తయింది' అని పంచుకున్నారు. కాగా.. డకాయిట్ మూవీని తెలుగు, హిందీలో ఒకేసారి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# గేమ్ చేంజర్ డ్యామేజ్ ముందే తెలిసిపోయింది



ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ హీరోగా నటించే సినిమా.. పైగా తమిళ లెజెండరీ డైరెక్టర్ శంకర్, టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజుతో కాంబినేషన్.. ఇలా గేమ్ చేంజర్ సినిమా అనౌన్స్ అయినపుడు మెగా అభిమానుల ఉత్సాహం అంతా ఇంతా కాదు. కానీ ఈ సినిమా రిలీజయ్యే సమయానికి ఆ ఉత్సాహం అంతా నీరుగారిపోయింది. సినిమా విపరీతంగా ఆలస్యం అయింది. పైగా టీజర్, ట్రైలర్ ఎగ్జైటింగ్‌గా అనిపించలేదు. దీనికి తోడు తొలి రోజు బ్యాడ్ టాక్ రావడంతో సినిమా దారుణమైన ఫలితాన్ని అందుకుంది. దిల్ రాజును ఈ సినిమా కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు. ఆయన కెరీర్లోనే అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమా ఇది. ఆ నష్టం రూ.100 కోట్ల పైమాటే అన్నది అంచనా. ఐతే ఈ సినిమా తనను ఆర్థికంగా పెద్ద దెబ్బ కొట్టబోతున్న విషయం రిలీజ్‌కు ముందే తనకు అర్థం అయిపోయిందని రాజు చెప్పాడు. కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా మీద చాలా నమ్మకం ఉండడంతో తాను రికవర్ అవుతాననే ధీమా కూడా అదే స్థాయిలో వచ్చిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్ తొలి రోజు పరిస్థితి చూడగానే అదెంత డ్యామేజ్ చేస్తుందన్న దానిపై తనకు అంచనా వచ్చిందని రాజు తెలిపాడు. ఇంకో మూడు రోజుల్లో సంక్రాంతికి వస్తున్నాం మ్యాజిక్ చేస్తుందనే నమ్మకంతో ఉన్నానని.. అనుకున్నట్లే ఆ సినిమా తనతో పాటు డిస్ట్రిబ్యూటర్లను, మొత్తంగా ఇండస్ట్రీని సేవ్ చేసిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్‌తో పాటు తన సంస్థ సినిమానే అయిన సంక్రాంతికి వస్తున్నాంను ఈ సంక్రాంతికి రిలీజ్ చేయడానికి చిరంజీవి, రామ్ చరణ్ పెద్ద మనసుతో ఒప్పుకున్నారని రాజు వ్యాఖ్యానించాడు. గేమ్ చేంజర్ నష్టం వంద కోట్లు ఉండొచ్చా అంటే దాదాపు ఔనన్నట్లే మాట్లాడారు రాజు. సంక్రాంతికి వస్తున్నాం నుంచి వచ్చిన లాభాలను తానేమీ తీసుకోలేదని.. గేమ్ చేంజర్ వల్ల నష్టపోయిన తన డిస్ట్రిబ్యూటర్లకే పంచానని.. మొత్తం ఓవర్ ఫ్లోస్ అన్నీ వాళ్లకే వెళ్లాయని.. అందువల్ల వాళ్లు, ఇండస్ట్రీ సేవ్ అయిందని రాజు పేర్కొన్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,